
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కర్నూలు జిల్లా వార్తలు 5
ఆదివారం 23 నవంబరు 2025





చేపల పెంపకం ఆదాయం ఘనం..!

- గాజులదిన్నె, గూడూరు, సుంకేసులలో 'మన చెరువు - మన సీడ్'
- 25 లక్షలు పెంచితే రూ.30-35 లక్షలకు పైగా లాభం
- జిల్లా మత్స్య శాఖకు అవార్డు

జలాశయాలు, చెరువుల్లో వదిలే ఒక చేప పిల్ల ఖరీదు రెండు రూపాయల పైమాటే. రైతులే పెంచుకుంటే 50-60 పైసలకు మించదు. 25 లక్షలు చేప పిల్లలు పెంచితే ఖర్చులు పోనూ సరాసరి రూ.30-35 లక్షలకు పైగా లాభం వస్తుం ది. ఆ దిశగా రైతుల్లో చైతన్యం కల్పించాల్సిన మత్స్య అధికారులు ఇన్నాళ్లు పట్టించుకోలేదు. రాయలసీమ జిల్లాల్లోనే ప్రథమంగా మత్స్య శాఖ డీడీ రంగనాథ్‌బాబు ప్రోత్సాహంతో గాజులదిన్నె, గూడూరు, సుంకేసుల గ్రామాల్లో మత్స్యకార సహకారం సంఘాల రైతులు 'మన చెరువు - మన సీడ్' పథకంలో భాగంగా బొచ్చే, రాగండి, ఎర్రమోసు రకం చేప పిల్లలు పెంపకం చేపట్టారు. మంచి దిగుబడి సాధించారు. భళా.. అంటూ ప్రశంసలు అందుకున్నారు. మత్స్య శాఖ కమిషనర్ రాంశంకర్ నాయక్ జిల్లాకు అవార్డును అందజేశారు.

కర్నూలు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో సుంకేసుల, గాజులదిన్నె ప్రాజెక్టు, పులికనుమ, పందికోన, కృష్ణగిరి జలాశయాలు సహా 52 చిన్ననీటి పారుదల చెరువుల్లో చేపలు పెంపకం చేపడుతున్నారు. చేపల వేట ద్వారా మత్స్యకారులకు జీవనోపాధి పొందుతున్నారు. 29 మత్స్యకారుల సహకార సంఘాలు ఉన్నాయి. గాజులదిన్నె జలాశయంలో చేపలు పెంపకం, వేటకు గాజులదిన్నె మత్స్యకారుల సహకార సంఘానికి అనుమతి ఇస్తారు. పులికనుమ, పందికోన, కృష్ణగిరి జలాశయాలు, 48 చెరువుల్లో చేపలు పెంపకం, వేట సాగించేందుకు ఏటా బహిరంగ వేలం ద్వారా లీజుకు ఇస్తున్నారు. కర్నూలు, సుంకేసుల, గాజులదిన్నె ఫిష్ సీడ్ ఫారాల్లో మత్స్య శాఖ అధికారులు చేప పిల్లలను పెంచుతున్నారు. ఆ పిల్లలను రైతులకు ఇవ్వకుండా సుంకేసుల జలాశయం, శ్రీశైలం జలాశయంలో వదిలేస్తారు. జలాశయాలు, చెరువుల్లో మత్స్యకారుల సహకారం సంఘాలు, లీజుదారులు కోస్తా జిల్లాల నుంచి చేప పిల్లలు కొనుగోలు చేసేవారు. ఫింగర్ లింక్ ఒక చేప పిల్ల ఖరీదు రెండు రూపాయాల నుంచి రెండున్నర రూపాయాలకు పైగా పడుతుంది. గాజులదిన్నె జలాశయంలో మత్స్యకార సహకారం సంఘం సభ్యులు 25 లక్షలు చేప పిల్లలు వదలాలంటే రూ.50 లక్షలకు పైగా వెచ్చించాల్సి వచ్చేది. దీంతో ఖర్చు భారం కావడంతో జిల్లాలో చాలా మంది మత్స్యకారుల సహకార సంఘాలు, రైతులు చేపల పెంపకంపై ఆసక్తి చూపేవారు కాదు. దీంతో మత్స్య సంపద రూపంలో ఆదాయం కోల్పోవాల్సి వచ్చేది.



గాజులదిన్నె మత్స్యకార సహకార సంఘం సభ్యులు చేప పిల్లలు పెంపకం



రాష్ట్రంలో ప్రథమం

రాష్ట్రంలో వాణిజ్య పరంగా చేప పిల్లల పెంపకం కేంద్రాలు ఎన్నో ఉన్నాయి. ప్రభుత్వం కూడా మత్స్య శాఖ ఆధ్వరంలోని ఫిష్ సీడ్ ఫారాల్లో చేప పిల్లలు పెంపకం చేపడుతుంది. మత్స్యకారుల సహకార సంఘాలు ముందుకు వచ్చి చేప పిల్లలు పెంచడంలో రాష్ట్రంలో జిల్లా ప్రథమ స్థానంలో ఉంటే పార్వతీపురంమన్యం జిల్లా రెండో స్థానంలో ఉంది. అంతేకాదు రాయలసీమ జిల్లాల్లో ప్రథమంగా కర్నూలు జిల్లాలో ఈ ప్రయోగం చేపట్టి సక్సెస్ అయ్యారు. దీనిని గుర్తించిన మత్స్యశాఖ కమిషనర్ రాంశంకర్ నాయక్ జిల్లాకు అవార్డు ఇచ్చారు. ఈ నెల 21న జరిగిన అంతర్జాతీయ మత్స్య దినోత్సవం పురస్కరించుకుని జిల్లా మత్స్య శాఖ డీడీ రంగనాథ్ బాబుకు ప్రశంస పత్రం, అవార్డును అందజేశారు.

జిల్లాలో తొలి ప్రయోగం

'మన చెరువు - మన సీడ్' పథకంలో భాగంగా క్యాప్టివ్ సీడ్ నర్సరీ కింద గాజులదిన్నె ప్రాజెక్టు, సుంకేసుల బ్యారేజీ సమీపంలో నిరుపయోగంగా ఉన్న ఫిష్ సీడ్ ఫారం పాండ్స్‌లో చేప పిల్లలు పెంపకానికి అనుమతి ఇచ్చారు. గాజులదిన్నె మత్స్యకార సహకార సంఘం సభ్యులు కర్నాటక రాష్ట్రం తుంగభద్ర డ్యాం వద్ద రూ.1.50 లక్షలు వెచ్చించి మూడు రోజుల చేప పిల్లలు (స్పాన్) కోటి కొనుగోలు చేశారు. జీడీపీ ఫిష్ సీడ్ ఫారం పాండ్స్‌లో పెంపకానికి శ్రీకారం చుట్టారు. సుంకేసుల మత్స్యకారుల సహకార సంఘం 50 లక్షలు, గూడూరు మత్సకారుల సహకార సంఘం 60 లక్షల పిల్లలు తెచ్చి పాండ్స్‌లో వదిలారు. మూడు ప్రాంతాల్లో 2.10 కోట్లు చేప పిల్లలను తెచ్చి పెంపకం చేపట్టారు. మూడు నెలలు వీటిని పెంచారు. స్పాన్, ఫ్రై దశల్లో కొంత కోల్పోవాల్సి ఉంటుందని అధికారులు చెప్పారు. జలాశయాలు, చెరువుల్లో వదిలేందుకు అనువైన ఫింగర్ లింక్స్ చేప పిల్లలు గాజులదిన్నెలో రూ.25 లక్షలు, గూడూరులో 15 లక్షలు, సుంకేసులలో 12 లక్షలు చొప్పున 52 లక్షలు చేప పిల్లలు ఉత్పత్తి అయ్యాయి. ఒకటి రెండు రూపాయాలు ప్రకారం రూ.1.04 లక్షలు అవుతుంది. వాటి పెంపకానికి దాదాపుగా రూ.30-35 లక్షలు ఖర్చు అయిందని అధికారులు అంటున్నారు. ఈ లెక్కన రూ.65-75 లక్షలు మత్సకారుల సంఘాలకు లాభం. అలాగే మత్స్య శాఖ కూడా కర్నూలు, సుంకేసుల, గాజులదిన్నె ఫిష్ సీడ్ ఫారంలో 3.10 కోట్లు చేప గడ్డు పిల్లలు తెచ్చి పెంపకం చేపట్టారు. 75 లక్షల ఫింగర్ లింక్స్ చేప పిల్లలు తయారు అయ్యారు. త్వరలోనే సుంకేసుల, శ్రీశైలం జలాశయాల్లో వదిలేందుకు సన్నాహాలు చేస్తున్నారు.



సుంకేసుల మత్స్యకార సహకార సంఘం సభ్యులు చేప పిల్లలు పెంపకం

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి



మంత్రాలయంలో పాదయాత్ర చేస్తున్న బీజేపీ నాయకులు

మంత్రాలయం, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ మంత్రాలయం నియోజకవర్గంలో అన్ని స్థానాల్లో పోటీకి ఇప్పటి నుంచే సిద్ధం కావాలని ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి అన్నారు. శనివారం మండలంలోని కల్లుదేవకుంట బాపురే ఫాంహౌస్ మైదానంలో సర్దార్ వల్లభాయి పటేల్ 150వ జయంతి ఉత్సవాలను బీజేపీ రాష్ట్రనాయకుడు, హైకోర్టు సీనియర్ అడ్వకేట్ పురుషోత్తంరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంత్రాలయం సర్కిల్‌లో విగ్రహానికి పూలమాలలు వేసి పాదయాత్ర చేపట్టారు. ముఖ్యఅతిథులుగా మంత్రాలయం జనసేన ఇన్‌చార్జి, ఐక్య వాల్మీకి పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మన్న, కోడుమూరు మాజీ ఎమ్మెల్యే మురళీకృష్ణ, బీజేపీ రాష్ట్ర విమోచన అధ్యక్షుడు సునీల్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి గీతామాధురి, విట్టరమేష్, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ మురళీనాయుడును సన్మానించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో బీజేపీ, జనసేన నాయకులను ప్రభుత్వ కార్యక్రమాలకు ఆహ్వానించడం లేదని ఆరోపించారు. మంత్రాలయం ఎమ్మెల్యే బాల నాగిరెడ్డి చేస్తున్న దౌర్జన్యాలు, బెదింపులకు భయపడేది లేదని పురుషోత్తంరెడ్డి అన్నారు. బీజేపీ నాయకులు జగ్గాపురం చిన్నఈరన్న, సత్యనారాయణరెడ్డి, మాలతి, రమేష్, గురురాజ్ దేశాయ్, దయాకర్, లలితకుమార్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కండక్టర్‌పై దాడి

- బస్సు లైట్లు, అద్దాలు ధ్వంసం



ఫోర్త్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట ఉన్న ఆర్టీసీ బస్సు

కర్నూలు క్రైం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : అనంతపురం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు కండక్టర్‌పై ప్రయాణికురాలి బంధువులు దాడి చేసిన సంఘటన కర్నూలు నగరంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. కండక్టర్‌పై దాడితో ఆగకుండా వీరంగం సృష్టించి బస్సు అద్దాలను కూడా ధ్వంసం చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా... అనంతపురం నుంచి కర్నూలుకు ఆర్టీసీ బస్సు బయల్దేరింది. డోన్‌లో ఓ మహిళ బస్సును ఎక్కింది. బస్సులో రద్దీ ఎక్కువగా ఉండటంతో కండక్టర్ మురళీకృష్ణ అందరినీ వెనక్కు తోశారు. ఈ క్రమంలో ఆ ప్రయాణికురాలు ఆగ్రహంతో ఊగిపోయింది. తనపై చేయి వేస్తావా అంటూ కండక్టర్‌పై వాగ్వివాదానికి దిగింది. వివాదం పెద్దగా మారడంతో పంచాయతీ డోన్ పోలీస్ స్టేషన్‌కు చేరింది. అక్కడి పోలీసులు ఇద్దరికి సర్ది చెప్పి పంపించేశారు. అయితే డోన్-కర్నూలు మధ్యలో కూడా ఆ ప్రయాణికురాలికి, కండక్టర్ మధ్య వాగ్వాదం ఏమాత్రం తగ్గలేదు. ఒకరిపై ఒకరు మరింత ఘర్షణ పడ్డారు. దీంతో ఆ ప్రయాణికురాలు కర్నూలులో ఉంటున్న తన కొడుకు, భర్తకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చింది. ఆమె కొడుకు, స్నేహితులు వచ్చి గుత్తి పెట్రోల్ బంకు వద్ద బస్సు ఆపి కండక్టర్‌పై ముప్పేట దాడికి పాల్పడ్డారు. బస్సు లైటు అద్దాలను పగులకొట్టారు. ఒక్కసారిగా దాడి చేయడంతో ఉద్రిక్తత నెలకొంది. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఇరువర్గాలను ఫోర్త్ టౌన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ప్రయాణికురాలు తనపై కండక్టర్ అసభ్యకరంగా ప్రవర్తించాడని ఆరోపించింది. అయితే రద్దీ అధికంగా ఉందని వెనక్కు వెళ్లాలని తాను గట్టిగా చెప్పానని కండక్టర్ మురళీకృష్ణ చెబుతున్నాడు. అయితే ఒకరిపై ఒకరు పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈఘటనపై పోలీసులు కేసు విచారిస్తున్నారు.

సైక్లింగ్‌లో కర్నూలు తేజం

- అమరావతిలో జరిగిన ట్రయల్స్‌లో ప్రతిభ
- జాతీయ రోడ్ సైక్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు..
- ఏపీ మెన్స్ సీనియర్స్ విభాగంలో అర్హత



కర్నూలు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): అమరావతిలో గురువారం శాప్ నిర్వహించిన ఏపీ రాష్ట్ర స్థాయి సైక్లింగ్ సెలెక్షన్ ట్రయల్స్ పోటీల్లో కర్నూలుకు చెందిన పి.రవితేజరెడ్డి ప్రతిభ చూపారు. డిసెంబరు 2 నుంచి 6వ తేదీ వరకు ఒడిశా రాష్ట్రం సంబల్‌పూర్‌లో జరిగగే 30వ జాతీయ రోడ్ సైక్లింగ్ పోటీలకు అర్హత సాధించారు. సీనియర్స్ విభాగంలో ఏపీ తరుపున పోటీల్లో పాల్గొంటారు. ఎస్ఆర్‌బీసీ-2 అవుకు ఎస్ఈ పి.రెడ్డిశేఖర్‌రెడ్డి, శ్రీదేవి దంపతుల సంతానం పి.రవితేజరెడ్డి. బెంగళూరు నగరంలో ఓ ప్రైవేట్ కంపెనీలో డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఐదారేళ్లుగా రోడ్ సైకింగ్ చేస్తున్నారు. రెండేళ్లుగా సైక్లింగ్ క్రీడా ఎంచుకొని సాధన మొదలు పెట్టారు. బెంగళూరులో నిర్వహించే రోడ్ సైక్లింగ్ పోటీల్లో పాల్గొంటూ వస్తున్నారు. గతేడాది కర్ణాటక రాష్ట్రం సైక్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో సత్తాచాటి మూడో స్థానం సాధించారు. దీంతో ఆ క్రీడపై మరింత ఆసక్తి పెంచుకున్నారు. జన్మభూమి తెలుగుగడ్డ తరుపున జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనాలని సంకల్పించారు. అదే సమయంలో ఈ నెల 19, 20న ఏపీ ప్రభుత్వం స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధప్రదేశ్ (శాప్) ఆధ్వర్యంలో అమరావతిలోని మందడం న్యూ బైపాస్ రోడ్‌లో ఏపీ రాష్ట్ర స్థాయి సైక్లింగ్ సెలెక్షన్ ట్రయల్స్ నిర్వహించింది. రాష్ట్రంలో వివిధ జిల్లా నుంచి వంద మందికి పైగా పాల్గొన్నారు. పురుషులు, మహిళలకు సీనియర్స్, అండర్-23, జూనియర్, సబ్ జూనియర్ విభాగాల్లో పోటీలు నిర్వహించారు. కర్నూలుకి చెందిన పి.రవితేజరెడ్డి 25 కిలోమీటర్లు వ్యక్తిగత టైమ్ ట్రయల్, 40 కిలోమీటర్లు రోడ్‌రేస్‌లో ప్రతిభ చూపారు. 30వ జాతీయ రోడ్ సైక్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఏపీ తరుపున పాల్గొనేందుకు అర్హత సాధించారు. జాతీయ స్థాయి పోటీల్లో 40 కిలో మీటర్లు వ్యక్తిగత టైమ్ ట్రయల్, 150 కిలో మీటర్లు రోడ్ రేస్‌లో పాల్గొంటానని, అందుకోసం సాధన చేస్తున్నట్లు రవితేజ రెడ్డి 'ఆంధ్రజ్యోతి'కి వివరించారు. ఆరోగ్యం కోసం సైక్లింగ్ మొదలు పెట్టి ఆక్రీడలో ఆసక్తి పెంచుకొని ఏపీ తరపున జాతీయస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపిక కావడంపై తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఏ ఒక్కదాంట్లో విజేతగా నిలిచినా అంతర్జాతీయ సైక్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు అర్హత సాధిస్తారు.

నేడు సత్యసాయిబాబా శతజయంతి

కర్నూలు కలెక్టరేట్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): పుట్టపర్తి సత్యసాయిబాబా శత జయంతి వేడుకలు ఆదివారం జిల్లాలోని అన్ని మండలాల్లో నిర్వహించాలని కలెక్టర్ డాక్టర్ సిరి అధికారులను ఆదేశించారు. యువత పాల్గొనేలా చూడాలని, ప్రత్యేకాధికారులంతా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు.

హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ నుంచి గాజులదిన్నెకు నీరు విడుదల

- 15 రోజులుగా ఎల్లెల్సీ నీరు నిలిపివేత



హంద్రీనీవా నుంచి జీడీపీ కాల్వకు విడుదలవుతున్న నీరు

గోనెగండ్ల, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): హంద్రీనీవా సుజల స్రవంతి (హెచ్‌ఎన్ఎస్ఎస్) నుంచి గాజులదిన్నె ప్రాజెక్టుకు నీటిని విడుదల విడుదల చేశారు. ఆదివారం ఉదయం ఆ నీరు జీడీపీకి చేరనున్నాయి. రెండు రోజుల క్రితం హంద్రీనీవా అధికారులు గాజులదిన్నె ప్రాజెక్టుకు 200 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. విడుదలైన నీరు వాగులు, వంకల ద్వారా వృథాపోగా జీడీపీలోకి చేరేలోపు 130 క్యూసెక్కులు చేరనున్నట్లు ఇరిగేషన్ అధికారులు తెలుపుతున్నారు. ఈఏడాది రబీ సీజన్‌కు నీటిని విడుదల చేశారు. ఇప్పటివరకు ప్రాజెక్ట్ కింద దాదాపు 13వేల ఎకరాలు సాగు అవుతున్నట్లు తెలుస్తుంది. పంటలు చేతికి అందే వరకు సాగునీరు విడుదల చేయాల్సి వస్తుంది. వచ్చే ఏడాది మార్చి నెల చివరి వరకు సాగు నీరు అందించాల్సి ఉంటుంది. 15 రోజులుగా ఎల్లెల్సీ నీటిని జీడీపీలోకి మళ్లించడం నిలిపి వేశారు.

ప్రస్తుతం ప్రాజెక్టులో 2.9 టీఎంసీలు..

ఎల్లెల్సీ నీటి విడుదల కూడా జనవరి 10తో ముగియనుంది. ఇక కేవలం హంద్రీ నీవా పథకం నుంచి వచ్చే నీటిపైనే జీడీపీ ఆధారపడాల్సి ఉంది. ప్రస్తుతం ప్రాజెక్టులో 2.9 టీఎంసీ మాత్రమే ఉంది. జీడీపీ కింద సాగు చేస్తున్న 13వేల ఎకరాల పంట చేతికి అందేవరకు నీరు విడుదల కావాలంటే మార్చి నెల చివరి వరకు నీరు విడుదల చేయాల్సి ఉంటుంది. జీడీపీ కింద బండగట్టు, డోన్, క్రిష్ణగిరి, కోడుమూరు, కర్నూలు, గూడూరు, సి.బెళగల్‌లో తాగునీటి పథకాలు ఉన్నాయి. దీంతో పాటు హంద్రీ పరిసర గ్రామాలకు రింగ్ బోర్ల ద్వారా తాగునీరు అందించాల్సి ఉంది. హంద్రీనీవా తప్ప మరో మార్గం లేదు.

రాష్ట్ర కుర్ణి కార్పొరేషన్ చైర్మన్‌గా మిన్నప్ప



ఎమ్మిగనూరు, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): కుర్ణి, కరికాలభక్తుల కార్పొరేషన్ చైర్మన్‌గా ఎమ్మిగనూరుకి చెందిన కామర్తి మిన్నప్పను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. శనివారం పలు కార్పొరేషన్లకు చైర్మన్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అందులో కుర్ణి కార్పొరేషన్ చైర్మన్‌గా చేనేత సామాజిక వర్గానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు కామర్తి మిన్నప్పను నియమించారు. పట్టణంలోని ఎంఎస్‌నగర్‌లో నివాసం ఉంటున్న మిన్నప్ప సాధారణ చేనేత కార్మికుడిగా మంచి గుర్తింపు పొందారు. 25 ఏళ్ల నుంచి టీడీపీలో పలు విభాగాల్లో పదవులు పొందారు. పార్టీకి అంకితభావంతో పని చేసిన ఆయన్ను గుర్తించిన సీఎం చంద్రబాబు రాష్ట్ర కుర్ణి, కరికాలభక్తుల కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించారు. ఈ సందర్భంగా మిన్నప్ప మాట్లాడుతూ ఎమ్మిగనూరు చేనేతలను గౌరవించి తనను గుర్తించిన సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్, ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డికి, కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

సైబర్ నేరాలను నియంత్రించాలి

నేర సమీక్షలో ఎస్పీ విక్రాంత్ పాటిల్

కర్నూలు క్రైం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో దొంగతనం కేసులను ఛేదించడంతో పాటు సైబర్ నేరాలను నియంత్రించాలని ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశించారు. శనివారం కర్నూలులోని జిల్లా పోలీస్ కార్యాలయంలో డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలపై, సైబర్ నేరాలు తగ్గించే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు. రాత్రి వేళలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నట్లు గుర్తించామన్నారు. గుంతలు, మలుపులు ఉన్న చోట సూచన బోర్డులు ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఓవర్ లోడింగ్ వాహనాలు వెంటనే నిలిపి వేయాలని ఆదేశించారు. డ్రంకెన్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్‌లపై స్పెషల్ డ్రైవ్ చేపట్టాలన్నారు. వయస్సు పైబడిన రౌడీషీటర్ల పేర్లను తొలగించాలని సూచించారు. ఆదివారం భారత్ బంద్ నేపథ్యంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆపరేషన్ కగార్‌లో ఫేక్ ఎన్‌కౌంటర్ అంటూ కలెక్టరేట్ వద్ద జరిగే ర్యాలీలో పాల్గొనే వారి పూర్తి వివరాలు సేకరించాలని ఆదేశించారు. సచివాలయ మహిళా పోలీసులను బందోబస్తుకు మినహాయించాలన్నారు. వారిని స్టేషన్ విధులకు వినియోగించాలని సూచించారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా ట్రయల్‌కు వచ్చేలా చూడాలన్నారు. అనంతరం వివిధ కేసుల్లో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ హుశేన్‌పీరా, డీఎస్పీలు బాబు ప్రసాద్, వెంకట్రామయ్య, హేమలత, భార్గవి, సీఐలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కల్లూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మరమతు పనుల్లో భాగంగా బళ్లారి సెక్షన్ పరిధిలో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఈఈ టి.శేషాద్రి ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 నుంచి 11 గంటల వరకు సెంట్రల్ ఫీడర్‌లోని కొత్తబస్టాండ్, ఈద్గా ఏరియా, మహావీర్‌నగర్ ప్రాంతంలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏడీఈ నాగప్రసాద్ తెలిపారు.

పారిశుధ్య నిర్వహణ సక్రమంగా ఉండాలి

కోడుమూరు రూరల్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): పారిశుధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీవో రాముడు ఆదేశించారు. వనివారం మండలంలోని పులకుర్తి గ్రామంలో రెండు డెంగీ కేసులు నమోదు కావడంతో పరిశుధ్య స్బిబంది, ప్రజలకు పలు సూచనలు చేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ దోమలు వ్యాప్తి చెందకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

పౌరుల సహకారంతోనే నగరాభివృద్ధి

- పశువులను రోడ్లపై వదిలితే చర్యలు
- నగర పాలక సంస్థ కమిషనర్ విశ్వనాథ్

కర్నూలు న్యూసిటీ, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): పౌరులు సహకరిస్తే నగరాన్ని ఆదర్శంగా తీర్చిదిద్ది, అభివృద్ధి సాధ్యమని నగర పాలక కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. శనివారం కార్యాలయంలో అన్ని విభాగాల అధికారలుతో సమీక్ష నిర్వహించారు. రహదారులపై పశువుల సంచారం నియంత్రించడం, ఖాళీ స్థలాలను అపరిశుభ్రంగా ఉంచిన యజమానులపై చర్యలు తీసుకుంటామన్నారు. పశువులను రహదారులపై వదిలితే గోశాలకు తరలించి, వారం లోపు జరిమానా చెల్లించి తీసుకోకపోతే యాజమాన్య హక్కులు రద్దవుతాయని స్పష్టం చేశారు. ఖాళీ స్థలాలను మూడు రోజుల్లో యజమానులు స్వచ్ఛందంగా శుభ్రం చేసుకోకపోతే నోటీసులు జారీ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు కుక్కల బెడద నివారణకు విద్యాసంస్థలు, ఆసుపత్రులు, ఫంక్షన్ హల్స్, జనసమూహం చుట్టూ ప్రహరీ ఏర్పాటు చేసుకోవాలన్నారు. రెస్టారెంట్లు, ఫంక్షన్ హల్స్ నిర్వాహకులు మిగిలిన ఆహారాన్ని బహిరంగ ప్రదేశాల్లో పారవేయడంతో కుక్కల బెడద ఎక్కువైందన్నారు. 119 రకాల నగర పాలక సేవలు పొందేందుకు పురమిత్ర యాప్‌ను తప్పనిసరిగ్గా డౌన్‌లోడ్ చేసుకుని సమస్యలను వెంటనే తెలియజేయాలని కోరారు. అడిషనల్ కమిషనర్ ఆర్‌జీవి.కృష్ణ, డిప్యూటి కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి, కార్యదర్శి నాగరాజు, ప్రజారోగ్య అధికారి డా.నాగశివప్రసాద్, ఇంచార్జి ఎస్‌ఈ శేషసాయి, ఎంఈ మనోహర్‌రెడ్డి, డీసీపీ వెంకటరమణ పాల్గొన్నారు



అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్ విశ్వనాథ్

104 సేవల్లో మందుల కొరత లేకుండా చూడాలి

కోడుమూరు రూరల్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): 104 వైద్య సేవల్లో మందుల కొరత లేకుండా చూడాలని సీపీఎం నాయకులు గఫూర్‌మియా, వీరన్న కోరారు. శనివారం అనుగొండ గ్రామంలో 104 వాహనం సిబ్బంది అందిస్తున్న వైద్యసేవలను పరిశీలించారు. మందులు అందుబాటులో లేవని ప్రజలు నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వం మందులను సరిపడా పంపిణీ చేయాలని కోరారు.

మంత్రి టీజీ భరత్‌తో నగరాభివృద్ధి

కర్నూలు అర్బన్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర మంత్రి టీజీ భరత్‌తోనే నగరాభివృద్ధి సాధ్యమని 23, 24 టీడీపీ క్లస్టర్ ఇనచార్జి ప్రవీణ్ కుమార్ అన్నారు. శనివారం శ్రీరామ్ నగర్‌లో కార్యకర్తలు, నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి సమస్యలను తెలుసుకున్నారు. ఎన్నడూ లేని తరహాలో నగరాభివృద్ధికి మంత్రి ప్రత్యేక చొరవ తీసుకుని నిధులు కేటాయించారన్నారు. ప్రజల సహకారంతో కర్నూలును మోడల్ సిటీగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా పని చేస్తున్నారని తెలిపారు. షేక్ మోహ మ్మద్ గౌస్ , నాగరాజు, వీరేష్ గౌడ్, మేరమ్మ, ప్రతాప్, మద్దిలేటి పాల్గొన్నారు.

సహకార సొసైటీ ఎన్నికలు ఏకగ్రీవం

ఓర్వకల్లు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కేతవరం గ్రామంలో లేబర్ కాంట్రాక్టు సహకార సొసైటీ లిమిటెడ్ ఎన్నికలు శనివారం ముగిశాయి. ఇన్స్‌పెక్టర్ ఎన్నికల అధికారి జి.రామకృష్ణయ్య, అసిస్టెంట్ రిజిస్టర్ నాగ రమణయ్య, ఏఆర్ రాజయ్య శ్రీనివాసులు ఆధ్వర్యంలో సభ్యులను ఎన్నుకున్నారు. పాలకమండలి ఐదు స్థానాలకు మేకల రంగస్వామి, వెంకటేశ్వర్లు, సూర్యనారాయణ, జి.శ్రీధర్, బి.నాగరాజుల నామినేషన్లు మాత్రమే రావడంతో ఐదు మంది ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎస్‌ఐ సునీల్ కుమార్ బందోబస్తు ఏర్పాటు చేశారు. సొసైటీ మాజీ కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ 1984లో ఏర్పాటైన సొసైటీ గని కార్మికుల అభివృద్ధికి కృషి చేసిందన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించినా ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

గుండ్రేవుల సాధనకు రేపు 'జల సమర దీక్ష'

కర్నూలు న్యూసిటీ, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): జిల్లా జీవనాడి గుండ్రేవుల ప్రాజెక్టు సాధనకై ఈ నెల 24న జరగనున్న 'జల సమర దీక్ష'ను చేయనున్నట్లు కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.శ్రీహర్ష పిలుపునిచ్చారు. శనివారం బిర్లా కాంపౌండులోని కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఉదయం 9.30 గంటలకు రాజవిహార్ నుంచి ధర్నా చౌక్ వరకు రైతులు, యువత, విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం 48 గంటల జల సమర దీక్ష చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.

బీఈడీ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

కర్నూలు అర్బన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): నిబంధనలను పాటించని బీఈడీ కళాశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని బీసీ సంఘం నాయకులు సూర్యప్రకాస్ డిమాండ్ చేశారు. శనివారం జాతీయ రహదారిపై నిరసన తెలిపారు. వెంటనే అనుమతి రద్దు చేయాలని, వర్శిటీ అధికారులు అక్రమ బీఈడీ కళాశాలలకు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. బీఈడీ కళాశాలల యాజమాన్యంపైన మంత్రి నారాలోకేష్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. రంగస్వామి, బాలరాజు, జీ. రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీటీఈ గుర్తింపు లేని కళాశాలను రద్దు చేయాలి

ఎన్ సీటీఈ గుర్తింపు లేని బీఈడీ కళాశాలను రద్దు చేయాలని రాయలసీమ విద్యార్థి సమైఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు సీమ కృష్ణ రాథోడ్ డిమాండ్ చేశారు. శనివారం ఆర్‌యూ వీసీ వి. వెంకట బసవరాజజీకు వినతి పత్రం ఇచ్చారు. చాలా కళాశాలల్లో మౌళిక వసతులు, ల్యాబ్‌లు, లైబ్రరీలు, ఫ్యాకల్టీ లేరన్నారు. గణేష్, భూషణ్ పాల్గొన్నారు.

జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ

కర్నూలు ఎడ్యుకేషన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): నగర శివార్లలోని సీఈఎస్ ఫార్మసీ కళాశాలలో శనివారం ఆల్ ఇండియా ఫార్మాస్యూటికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. కేవీ సుబ్బారెడ్డి ఫార్మసీ కళాశాల విద్యార్థులు ప్రథమ బహుమతిని సాధించారు.కళాశాలల ఛైర్మన్ కేవీ సుబ్బారెడ్డి, సెక్రటరీ విజయలక్ష్మమ్మ, విద్యార్థులను అభినందించారు. ప్రిన్సిపాల్ డా.బీవీ రమణ మాట్లాడుతూ ఫార్మసీ రంగంలో పోటీ పరీక్షలు, శాస్త్రీయ కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమైనవని తెలిపారు.

మైపర్‌లో 'ఫార్మసీ' వారోత్సవాలు

నగరంలోని ఎ.క్యాంపు మైపర్ ఫార్మసీ కళాశాలలో జాతీయ ఫార్మసీ వారోత్సవాలు శనివారం ముగిశాయి. విద్యార్థులు, అధ్యాపకులు టీమ్ ఫార్మాసిస్టు అడ్వకేట్స్ ఆఫ్ వ్యాక్సీనేషన్ పబ్లిక్ అవేర్‌నెస్ ప్రోగ్రాం' నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అకడమిక్ డైరెక్టర్ డా.స్టెల్లా సతీష్, ప్రిన్సిపాల్ డా.ఎం.రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా.కాసర్ల సురేష్ పాల్గొన్నారు.

వచ్చే నెల 5న ధ్రువపత్రాల పరిశీలన

కర్నూలు రూరల్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీలో అప్రెంటీషిప్ శిక్షణకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న ఐటీఐ అభ్యర్థులకు డిసెంబరు 5న ధ్రువపత్రాల పరిశీలన ఉంటుందని జోనల్ శిక్షణా కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నజీర్ అహ్మద్ ప్రకటనలో తెలిపారు. ఎస్ఎస్‌సీ, ఐటీఐ, ఎన్‌సీవీటీతోపాటూ కుల ధ్రువీకరణ పత్రాలు, దివ్యాంగులు, మాజీ సైనికోద్యోగుల పిల్లలు, ఎన్‌సీసీ, స్పోర్ట్స్ ఉన్నవారు తగిన ధ్రువపత్రాలతో రావాలన్నారు. పాన్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్సు, బ్యాంకు బుక్, పాస్‌పోర్టు సైజు ఫోటో, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు, రూ.118ల రుసుముతో హాజరు కావాలన్నారు. డీజిల్ మెకానిక్ ట్రేడ్‌కు డిసెంబరు 5న ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, మోటర్ మెకానిక్, ఎలక్ట్రీషియన్, వెల్డర్, పెయింటర్, ఫిట్టర్, డ్రాఫ్ట్‌మెన్ సివిల్ వారు అదేరోజు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 లోపు హాజరుకావాలని సూచించారు. వివరాలకు 08518-257025 నంబర్‌కు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 మధ్య ఫోన్‌చేసి తెలుసుకోవచ్చన్నారు.

మహిళా మార్ట్ మూసివేత కారకులపై చర్యలు తీసుకోవాలి

కర్నూలు న్యూసిటీ, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మహిళా మార్ట్ మూతకు కారణమైన అదికారులపై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎండి. అంజిబాబు డిమాండ్ చేశారు. శనివారం మెప్మా ఆర్పీల సంఘం, పొదుపు గ్రూపుల సమన్వయం కమిటీ అధ్వర్యంలో రెండో రోజు సమ్మె చేపట్టారు. రూ.66లక్షలు వసూలు చేసి మహిళా మార్ట్ ఏర్పాటు చేసి, నిర్వహణ చేయలేక మెప్మా పీడి, ఐటీలదే చేతులెత్తేశారన్నారు. మార్ట్ మూతకు కారణమైన వారిపై చర్యలు తీసుకుని పెట్టుబడిని తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర నాయకులు జే.దివాకర్ సమ్మెకు మద్దతు తెలిపారు. ఉమాదేవి, అధ్యక్షురాలు పి.రుద్రమ్మ, కోశాధికారి సుజాతప్రసాద్, నగర అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మీబాయ్, ఎస్.షబానా ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

కర్నూలు న్యూసిటీ/కల్చరల్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): నగరంలోని కంప్యూటర్ డీలర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కర్నూలు కంప్యూటర్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు భూమా కోరారు. శనివారం ఎంఆర్‌బీ ట్రేడ్ సెంటర్‌లో అమీలియా ఆసుపత్రి అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిరర్వహించారు. అసోసియేషన్ సభ్యులకు భీమా, ప్రభుత్వ రాయితీలు వచ్చేలా చూస్తామన్నారు. షాకిర్ బాషా, షణ్ముక నాథ్, భూమా కిషోర్, రోహిణి కుమార్, ఖాజా బాష, నాగసుధీర్ తదితరులు పాల్గొన్నారు

25న జాబ్‌మేళా



వివరాలు వెల్లడిస్తున్న ప్రిన్సిపాల్

కోడుమూరు రూరల్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 25న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ షేక్షావలి, నైపుణ్యాభివృద్ధి అధికారి ఆనంద్ రాజ్ తెలిపారు. శనివారం వివరాలను విడుదల చేశారు. ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ అధ్వర్యంలో 10 కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారన్నారు. పది, ఇంటర్, డిగ్రీ, పీజీ, ఐటీఐ పూర్తిచేసి ఉండి, 18-35 ఏళ్లలోపు నిరుద్యోగులు ధృవపత్రాలు, ఆధార్ కాపీలతో ఇంటర్వ్యూకు హాజరు కావాలని కోరారు. వివరాలకు 8374376305 నంబరులో సంప్రదించాలన్నారు.

నేడు సాంఘిక నాటక ప్రదర్శన

కర్నూలు కల్చరల్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలో ఆదివారం సాయంత్రం 6.30 గంటలకు 'చైర్మన్' సాంఘిక నాటక ప్రదర్శన ఉంటుందని కళాక్షేత్రం అధ్యక్ష, కార్యదర్శులు పత్తి ఓబులయ్య, సి.యాగంటీశ్వరప్ప ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ రసరంజని నాటక సంస్థ నటీనటులు కె.కృష్ణమూర్తి, డొక్కా బాచి, అవినాష్, మోహన్ సేనాపతి, డాక్టర్ శ్రీజ సాదినేని, ఘణాపురం శశి, కేకే రెడ్డి తదితరులు నటిస్తున్నారన్నారు.

సీఎంను కలిసిన ఎమ్మెల్యే గౌరు చరిత



కల్లూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబును పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి శనివారం కలిశారు. విజయవాడలో కార్యాలయంలో సీఎంకు పాణ్యం నియోజకవర్గ సమస్యలను వివరించారు. స్పందించిన సీఎం సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

రేపు జిల్లాకు కాంగ్రెస్ కేంద్ర కమిటీ

కర్నూలు అర్బన్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ కేంద్ర కమిటీ ఈనెల 24 నుంచి నాలుగు రోజుల పాటు జిల్లాలో పర్యటించనుందని కాంగ్రెస్ కమిటీ కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. జిల్లా, నగర కాంగ్రెస్ అధ్యక్షుల నియామకంలో భాగంగా నియోజవర్గాల్లో పర్యటిస్తారన్నారు. సభ్యులు హెచ్‌సీ యోగేష్, సాకే శంకర్, సొటి నాగరాజు, సూర్య నాయక్ పర్యటించనున్నారని పేర్కొంది.

చిరుధాన్యాలపై అవగాహన సదస్సు



ఖాదర్ వలి

కర్నూలు అగ్రికల్చర్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): నగరంలోని సి.క్యాంపు టీజీవీ కళాక్షేత్రంలో సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు చిరుధాన్యాలపై అవగాహన ఉంటుందని నిర్వాహకులు కడింపల్లి మోహన్ కుమార్, పోగుల సోమశేఖర్ ప్రకటనలో తెలిపారు. పద్మశ్రీ డాక్టర్‌ఖాదర్ వలి కొర్రలు, సామలు, అరికెలు, ఊదరలు, జొన్నలు, రాగులు తినడం వల్ల కలిగే లాభాలను వివరిస్తారన్నారు.

విజేతలుగా తిరిగి రావాలి



డ్రాగన్ బోట్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

కర్నూలు స్పోర్ట్స్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయి సీనియర్ డ్రాగన్ బోట్ పోటీల్లో విజేతలుగా తిరిగి రావాలని అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గంగాధర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అవినాష్ శెట్టి క్రీడాకారులకు సూచించారు. 24 నుంచి 27 వరకు మహారాష్ట్ర నాందేడ్‌లో నిర్వహించనున్న పోటీలకు రాష్ట్ర క్రీడాకారులు శనివారం కర్నూలు రైల్వేస్టేషన్ నుంచి పయనమయ్యారు. ఏపీ జట్టు మిక్స్‌డ్ విభాగంలో పాల్గొంటున్నట్లు తెలిపారు. టి.ధోని, రాయ లిఖిత చౌదరి, కే.మోహిత్ రావ్, డి.ఆసిఫా నాజ్ (అనంతపురం), కమ్మరి శేఖర్, చెంచు వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ (కర్నూలు), దళిత రామచంద్రుడు (నంద్యాల), ఎన్.శివాజీ, పి.మోహన లక్ష్మీ ప్రియాంక (ప్రకాశం) ఉన్నారు.

ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు

కర్నూలు క్రైం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ తేజామూర్తి హెచ్చరించారు శనివారం కర్నూలు తాలుకా పోలీసులు తుంగభద్ర నది వద్ద గస్తీ నిర్వహించారు. అక్రమంగా నిల్వ ఉంచినా చర్యలు తప్పవన్నారు.

రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

కర్నూలు క్రైం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : కర్నూలు-దూపాడు రైల్వేస్టేషన్ల మధ్యలో గుర్తు తెలియని వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల మేరకు.. స్థానికులు సమాచారంతో రైల్వే పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి వయస్సు 40-45 ఏళ్ల మధ్య ఉంటుందని భావిస్తున్నారు. శరీరంపై నలుపురంగు ప్యాంట్, టవల్ ఉన్నాయని, ఆచూకీ తెలిసిన వారు 9908889696 నంబర్‌కు ఫోన్ చేయాలని సీఐ శ్రీనాథ్ రెడ్డి తెలిపారు.

నిబద్ధతతో సేవలందించాలి

కర్నూలు కలెక్టరేట్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రజలు జీవన ప్రమాణాల్లో మార్పు వచ్చేలా నిబద్ధతతో సేవలందించాలని కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ పొందుతున్న 16 మంది ఐపీఎస్, ఐఎఫ్ఎస్, ఐఆర్ఎస్, ఐఈఎస్ అధికారులు శనివారం కలెక్టర్‌తో సమావేశమయ్యారు. ఆదోని, ఎమ్మిగనూరు, మున్సిపాలిటీలు, మండలాల్లో వీరు పరిశీలించనున్నారు. జిల్లా ప్రాముఖ్యత, పారిశ్రామికాభివృద్ధి, అక్షరాస్యత, వివరాలను కలెక్టర్ వారికి వివరించారు. జడ్పీ సీఈవో నాసరరెడ్డి పాల్గొన్నారు.

రేపు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

కర్నూలు కలెక్టరేట్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వినతులు స్వీకరిస్తామని కలెక్టర్ సిరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు, మండల కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడా వినతులు స్వీకరిస్తారని, ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

క్రీడాకారులకు కలెక్టర్ అభినందన



మెడల్స్ సాధించిన క్రీడాకారులతో కలెక్టర్ సిరి

కర్నూలు స్పోర్ట్స్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): విజయనగరం జిల్లాలో నిర్వహించిన 12వ రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారులు పతకాలు సాధించారు. శనివారం కలెక్టర్ డా.ఏ.సిరి క్యాంపు కార్యాలయంలో క్రీడాకారులను అభినందించారు. సీనియర్స్‌లో బి.వీరేష్ 65 కేజీల క్యాట్ గోల్డ్, పర్వేజ్ ముష్రాఫ్ 110 కేజీల క్యాట్ సిల్వర్, అండర్-14 విభాగంలో ఇంతియాజ్ 79 కేజీల క్యాట్, యూ-17 విభాగంలో 94 కేజీల కేటగిరిలో చాంద్‌బాషా , 94 కేజీల విభాగంలో హజరత్ వలి కాంస్య పథకాలను సాధించారు.

బోధనోపకరణాలు పంపిణీ



బాక్సులు ఇస్తున్న ఎంఈవోలు

సి.బెళగల్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రాథమిక పాఠశాలలోని 1,2 తరగతుల విద్యార్థులకు బోధించడానికి ప్రభుత్వం 'జాదూయి పిటారా' బాక్సులను అందజేసినట్లు ఎంఈవో-1 జ్యోతి తెలిపారు. శనివారం మండలంలోని 42 ప్రాథమిక పాఠశాలల హెచ్‌ఎంలకు వాటిని పంపిణీ చేశారు. ప్రభుత్వం 32 బోధనోపకరణాలు ఉంచిందన్నారు. వీటితో పిల్లలకు నాణ్యమన విద్య అందించవచ్చని తెలిపారు. ఎంఈవో-2 ఆదాం బాషా, హెచ్‌ఎంలు, వెంకటేశ్వర్లు, ఎంఆర్‌సీ రాజరావు ఉన్నారు.

కొలిమిగుండ్లతో సత్యసాయి అనుబంధం



సాయిబాబాతో తల్లి ఈశ్వరమ్మ (ఫైల్)


- బాబా తల్లి ఈశ్వరమ్మ జన్మించింది ఇక్కడే
- గుర్తుగా శివాలయంలో ఆమె విగ్రహం
- నేడు సత్యసాయిబాబా శత జయంతి



ఈశ్వరమ్మ పూజలు నిర్వహించిన శివాలయం

కొలిమిగుండ్ల, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రపంచానికి ఆధ్యాత్మిక చక్రవర్తిని అందించిన సత్యసాయిబాబాకు కొలిమిగుండ్లతో విడదీయరాని అనుబంధమే ఉంది. సత్యసాయి మాతృమూర్తి ఈశ్వరాంబ జన్మించింది కొలిమిగుండ్లలోనే కావడం విశేషం. దేశ విదేశాల్లో ఆధ్యాత్మిక చక్రవర్తిగా పేరుగాంచిన సత్యసాయిబాబా శత జన్మించి నేటికి సరిగ్గా వందేళ్లయింది. ఈసందర్భంగా సత్యసాయిబాబాకు కొలిమిగుండ్లతో ఉన్న అనుబంధంపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం.

కొలిమిగుండ్లకు చెందిన సుబ్బరాజు, సుబ్బాయమ్మ దంపతుల కుమార్తె ఈశ్వరమ్మ. ఆమెకు తల్లిదండ్రులు పెట్టిన అసలు పేరు నామగిరాయమ్మ అయితే వివాహ అనంతరం మామ కొండమరాజు(సాయిబాబా తాత) ఆమెకు ఈశ్వరమ్మగా నామకరణం చేశారు. అయితే ఈశ్వరమ్మ వివాహానికి ముందే తమ సమీప బంధువులు కొండమరాజు పిలుపుమేరకు పుట్టపర్తికి తరలివెళ్లారు. అనంతరం కొండమరాజు పెద్ద కుమారుడు పెద్ద వెంకప్పరాజుతో ఈశ్వరమ్మ వివాహం జరిగింది. ఈదంపతులకు 1926 నవంబరు 23న కలిగిన సంతానమే భగవాన్ సత్యసాయిబాబా. తల్లిదండ్రులు పెట్టిన పేరు సత్యనారాయణరాజు. అయితే తన 14వ ఏటనే సత్యనారాయణరాజు అనంతపురం జిల్లాలో సత్యసాయిబాబాగా అవతరించారు. అనంతరం జిల్లా, రాష్ట్రం, దేశం ఇలా ప్రపంచ నలుమూలలా తన ఆధ్యాత్మిక ప్రసంగాలతో భక్తులను ఆకర్షించారు.



గ్రామస్థులు శివాలయంలో ఏర్పాటు చేసిన ఈశ్వరమ్మ విగ్రహం

సత్యసాయిబాబాను ఈ లోకానికి అందించిన తల్లి ఈశ్వరమ్మ సైతం చిన్న నాటి నుంచి ఆధ్యాత్మికతతో ఉండేదని కొలిమిగుండ్లలోని పెద్దల ద్వారా తెలుస్తోంది. స్థానిక శివాలయంలో ఆమె తన చిన్నతనం నుండే నిత్యం పూజలు చేసేవారు. శివాలయాన్ని శుభ్రం చేయడంతో పాటు ఇతరులకు సహాయ సహకారాలు అందించేవారు. సత్యసాయిబాబా చిన్న పిల్లవాడుగా ఉన్న సమయంలో ఈశ్వరమ్మ ఆయనతో కలిసి, కొలిమిగుండ్ల శివాలయాన్ని పలుమార్లు సందర్శించారు. అందుకే ఆమెకు గుర్తుగా కొలిమిగుండ్ల గ్రామ పెద్దలు శివాలయంలో ఈశ్వరమ్మ విగ్రహాన్ని ఏర్పాటుచేశారు. బాబా ఆధ్యాత్మిక ప్రపంచంలో తల్లి ఈశ్వరమ్మ సైతం మరణం వరకు ఆయన సేవలోనే తరించింది. పుట్టపర్తిలో అధునాతనమైన ఉచిత వైద్యం, విద్య, నీటి సరఫరా తన తల్లి ఈశ్వరమ్మ ఆకాంక్ష మేరకే ఏర్పాటు చేసినట్లు సత్యసాయిబాబా తన ప్రసంగాల్లో అనేకసార్లు వివరించడం గమనార్హం.

సత్యసాయిబాబా సంకల్పం : సత్యసాయిబాబా చివరి సమయంలో కొలిమిగుండ్లలో తన తల్లి ఈశ్వరమ్మకు గుడి నిర్మించాలని సంకల్పించారని అప్పట్లో ప్రచారం జరిగింది. దీనికి అణుగుణంగానే కర్నూలు జిల్లాకు చెందిన సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు కొలిమిగుండ్లకు చేరుకొని పెద్దలతో చర్చించారు. సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో 2007-09 మధ్య కాలంలో పలుమార్లు గ్రామంలో నగర సంకీర్తన, మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమాలు చేపట్టారు. దీంతో సత్యసాయిబాబా సంకల్పంతో కొలిమిగుండ్ల ఆధ్యాతిక కేంద్రంగా మారుతుందని అందరూ భావించారు. అయితే అనంతరం ట్రస్ట్ సభ్యులు ఈవిషయాన్ని అటకెక్కించారు. ఇదే సమయంలో 2011 ఏప్రిల్-24న భగవాన్ సత్యసాయిబాబా వారు శివైక్యం చెందడం జరిగింది. దీంతో బాబా సంకల్పం నెరవేరలేదని కొలిమిగుండ్ల వాసులు ఆవేదన చెందుతున్నారు.

సామాజిక సేవలు విస్తరించాలి

సత్యసాయి సేవా సమితి జిల్లా కన్వీనర్ మాకా అశోక్‌కుమార్



నారాయణ సేవలో పాల్గొన్న సాయి సేవకులు

కర్నూలు కల్చరల్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): సత్యసాయి మార్గంలో భక్తులు సేవా కార్యక్రమాలను విస్తరించాలని సేవా సమితి జిల్లా కన్వీనర్ మాకా అశోక్‌కుమార్ పిలుపునిచ్చారు. నగరంలోని నెహ్రూ నగర్ సత్యసాయి మందిరంలో 'నారాయణ సేవ' నిర్వహించారు. నగరంలోని బి.క్యాంపు ప్రభుత్వ దివ్యాంగ బాలుర వసతి గృహ విద్యార్థులకు అన్నందానం, జి పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల సమీపంలోని విభిన్న ప్రతిభా వంతుల వసతి గృహంలో పేస్టులు, టూత్ బ్రష్‌లు పంపిణీ చేశారు.

నేడు సత్యసాయి బాబా..

సీఎం చంద్రబాబు సత్యసాయి బాబా జన్మదినాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించినందున కలెక్టర్ డాక్టర్ సిరి ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో సత్యసాయి జన్మదిన వేడుకలు నిర్వహిస్తారని మాకా అశోక్ తెలిపారు.

బావిలో పడి యువకుడి మృతి

చాగలమర్రి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు బావిలో పడి ఓ యువకుడు మృతిచెందాడు. ఈ ఘటన శనివారం మండలంలోని పెద్దవంగలి చోటుచేసుకున్నట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు. వివరాలు.. గ్రామానికి చెందిన సంతోష్ కుమార్(36) అనే యువకుడు మద్యానికి బానిసయ్యాడు. గ్రామ సమీపంలోని బావిలో ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందాడు. సంతోష్‌కుమార్‌కు రెండేళ్ల క్రితం వివాహమైంది. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆళ్లగడ్డ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుడి భార్య మానస ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య

చాగలమర్రి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల విద్యాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య తెలిపారు. శనివారం రాత్రి చాగలమర్రిలోని పీఆర్టీయూ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో ఉద్యోగులకు ఎప్పుడు జీతాలు పడతాయో తెలియని అయోమయం ఉండేదన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులకు వేతనాలు సకాలంలో పడుతున్నాయన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విద్యారంగంలో మార్పులు తీసుకొచ్చి విద్యారంగానికి పెద్దపీట వేశారని అన్నారు. ఉపాధ్యాయుల హామీలను కూడా ప్రభుత్వం నెర వేరుస్తుందన్నారు. కార్యక్రమంలో పీఆర్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ రవింద్రారెడ్డి, మౌలాలి, ఓబుళపతి, దస్తగిరి, గురుచంద్రుడు, మహేంద్ర, హరినాథ్ రెడ్డి, సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఒకేషనల్ విద్యార్థులకు శిక్షణ

కర్నూలు ఎడ్యుకేషన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): నగరంలోని బి.క్యాంపు వృత్తి విద్యా కళాశాలలో శనివారం విద్యార్థులకు ఆన్ ది జాబ్ ట్రైనింగ్ నిర్వహించారు. జిల్లా వృత్తి విద్యా అధికారి డా.సురేష్‌బాబు మాట్లాడుతూ ఒకేషనల్ కోర్సులో చదువుతున్న విద్యార్థులు నవంబరు, డిసెంబరు నెలలో క్రమ పద్ధతిలో ఆన్ ది జాబ్ ట్రైనింగ్ శిక్షణ పొందాలని తెలిపారు. ప్రాక్టికల్ నైపుణ్యాలు, పరిశ్రమ అనుభవంతో ఉద్యోగ ఉపాధి అవకా శాలు పొందవచ్చన్నారు. ఆర్ఐవో లాలెప్ప, కళాశాల ప్రిన్సిపాల్ నాగస్వామి నాయక్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

లారీని ఢీకొట్టిన ట్రావెల్స్ బస్సు

చాగలమర్రి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మద్దూరు మెట్ట సమీపంలో 40వ జాతీయ రహదారిపై ప్రైవేటు ట్రావెల్స్ బస్సు అదే రహదారిలో వెళ్తున్న లారీని ఢీకొట్టింది. ఈ ఘటన శనివారం తెల్లవారుజామున జరిగింది. పీఆర్ఎల్ ట్రావెల్స్ బస్సు కడప వైపు నుంచి నంద్యాలకు వెళ్తుండగా మద్దూరు మెట్ట సమీపానికి చేరుకోగానే అదే దారిలో వెళ్తున్న లారీని ఓవర్‌టెక్ చేయబోయి ఢీకొట్టింది. బస్సు డ్రైవర్ ప్రకాష్‌రెడ్డి గాయపడ్డాడు. డ్రైవర్‌ను 108లో ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఎస్ఐ సురేష్, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు.

26న ప్యాసింజర్ రైలు దారి మళ్లింపు

మద్దికెర, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): గుంతకల్లు-హిందూపురం, హిందూపూర్- గుంతకల్ ప్యాసింజర్ రైలుకు ఈ నెల 26న రైలు దారి మళ్లింపు ఉంటుందని సౌత్ సెంట్రల్ రైల్వే సీఆర్వో శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. హిందూపూర్ వెళ్లే ప్యాసింజర్ రైలు గూళ్యపాలెం-వెంకటాంపల్లె మీదుగా వెళ్తుందని చెప్పారు. ఈ మార్పును ప్రయాణికులు గమనించాలని ఆయన సూచించారు. పాత కొత్త చెరువు రైల్వేస్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఈ దారి మళ్లింపు చేపట్టినట్లు తెలిపారు.

విద్యుదాఘాతంతో గొర్రెలు మృతి

రుద్రవరం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అప్పనపల్లె గ్రామంలో శుక్రవారం రాత్రి విద్యుదాఘాతంతో 18 గొర్రెలు మృతి చెందినట్లు గురవయ్య అనే రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. గొర్రెల షెడ్డులో ఫ్యాను రెక్కలు ఊడి విద్యుత్ వైరుకు తగలడంతో ఒక్కసారిగా విద్యుత్ సరఫరా అయింది. పక్కనే ఉన్న యువకుడు గొర్రెలు అరుస్తుండగా వెళ్లి చూసి విద్యుత్‌సరఫరా నిలిపివేశాడు. 18 గొర్రెలుమృతి చెందడంతో రూ.2.50 లక్షలు నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు తెలిపారు. ఉపాధి కోసం తెచ్చుకున్న గొర్రెలు మృతి చెందాయని, ఆదుకోవాలని కోరారు.

ఎన్‌సీసీ విద్యార్థుల శ్రమదానం



చెత్తను తొలగిస్తున్న విద్యార్థులు

కర్నూలు న్యూసిటీ, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): నగరంలోని శ్రీలక్ష్మీ పాఠశాల ఎన్‌సీసీ విద్యార్థులు శనివారం శ్రమదానం చేశారు. నగరంలోని ఎన్ఆర్‌పేట తుంగభద్ర నదీ తీరాన రివర్‌బండ్ వద్ద చెత్తా.. చెదారాన్ని ఎత్తివేసి చేసి శుభ్రం చేశారు. ఎన్‌సీసీ అధికారి హరీష్ కుమార్ తెలిపారు. ఎన్‌సీసీ ఆఫీసర్ అశ్విని, 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

విజయ డెయిరీ రైతుల సంస్థ

- ఆదాయాన్ని రూ.15కోట్లకు పెంచాం
- చైర్మన్ ఎస్‌వీ జగన్మోహన్ రెడ్డి



కర్నూలు అగ్రికల్చర్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): విజయ డెయిరీ రైతుల సంస్థ అని చైర్మన్ ఎస్‌వీ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం కర్నూలులోని విజయ డెయిరీ ప్రాంగణంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, ఆమె సోదరుడు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి ఎలాగైనా విజయ డెయిరీని తమ సొంతం చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. వారి ఆటలు సాగనీయమని జగన్మోహన్ రెడ్డి హెచ్చరించారు. ఎమ్మెల్యే అఖిలప్రియ అసెంబ్లీలో తనపైన ఎన్నో ఆరోపణలు చేశారని, అవన్నీ అవాస్తవాలు అని చెబుతూ అందుకు రుజువుగా సంబంధిత పత్రాలను చూపించారు. చైర్మన్‌గా తాను డెయి రీని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఎన్నో కార్యక్రమాలు అమలు చేశామన్నారు. ఏడాదికి రూ.50లక్షల ఆదాయం ఉన్న సంస్థ ఆదాయాన్ని ప్రస్తుతం రూ.15కోట్లకు పెంచామన్నారు. రైతులకు బోనస్‌లు కూడా అందించామన్నారు. గతంలో చైర్మన్‌గా పని చేసిన నారాయణరెడ్డిపై ఒత్తిడి తెచ్చి రూ.1.40 కోట్ల రుణాన్ని భూమా అఖిలప్రియ తీసుకున్నారన్నారు. ఆరుణాన్ని కూడా విజయ డెయిరీకి వెంటనే చెల్లించాలని చెబితే తనపై పగ పెంచుకొని కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని ఆయన ఆరోపించారు.

పెండింగ్ ప్రాజెక్టులపై దృష్టి సారించాలి

- సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ



మాట్లాడుతున్న సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ

ఆలూరు రూరల్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణంపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించాలని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. శనివారం కర్నూలు జిల్లా ఆలూరు మండలం మొలగవల్లిలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 3లక్షల రాష్ట్ర బడ్జెట్‌లో 40వేల కోట్లు నిధులు కేటాయిస్తే 3 ఏళ్లల్లో రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పూర్తవుతుందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంకు కేంద్రం ప్రభుత్వం నిధులు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారన్నారు. కర్నూలు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న వేదావతి, గురు రాఘవేంద్ర, ఆర్‌డీఎస్ ప్రాజెక్టుల నిర్మాణం కోసం నిధులు కేటాయించి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అత్యంత వెనకబడిన కర్నూలు జిల్లా అని, ఇతర రాష్ట్రాలకు బతుకుదెరువు కోసం వలసలు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాక భూపేష్, సీపీఐ మండల కార్యదర్శి రామాంజనేయులు, సర్పంచ్ మోహన్‌రాజ్, అశోక్‌యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ పూల రామాంజినేయులు, రంగన్న పాల్గొన్నారు.

ఘనంగా గుమ్మనూరు శ్రీనివాసులు జన్మదిన వేడుకలు

హాజరైన గుంతకల్లు ఎమ్మెల్యే జయరాం



ఎమ్మెల్యే జయరాంకు కేకు తినిపిస్తున్న దేవరగట్టు ఆలయ మాజీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు

ఆలూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): దేవరగట్టు మాల మల్లేశ్వరస్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు జన్మదిన వేడుకలు శనివారం ఆలూరులో ఘనంగా నిర్వహించారు. గుమ్మనూరు గ్రామం నుంచి ఆలూరు వరకు భారీ వాహనాలతో ర్యాలీ చేపట్టారు. అనంతరం గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలో కేకు కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. ప్రజాసేవలో గుమ్మనూరు కుటుంబం ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నారాయణస్వామి, జెడ్పీటీసీ లింగప్ప, అరికెర సర్పంచ్ నాగరాజు, నాయకులు గోవింద్, వీరంజి, మంజు, సూరి, ప్రసాద్, అన్నయ్య, వీరేష్, నబీ, భీమప్ప, శ్రీదర్, సతీష్, గుత్తి మార్కెట్‌యార్డు చైర్మన్ సూర్యప్రకాష్, సింగిల్ విండో అధ్యక్షులు మస్తానప్ప, తదితరులు పాల్గొన్నారు.

కుక్కల స్వైర విహారం

● ముగ్గురికి తీవ్ర గాయాలు

● పట్టించుకోని అధికారులు

తుగ్గలి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): వీధి కుక్క దాడి చేయడంతో ముగ్గురికి తీవ్రమైన గాయాలయ్యాయి. శనివారం మండల పరిధిలోని బాటతాండాలో వీధి కుక్కలు దాడి చేయడంతో ఓ చిన్నారితో పాటు ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. దీంతో గ్రామస్థులు భయాందోళన చెందుతున్నారు. వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉందని, అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. కుక్కల భయంతో ఇళ్ల నుంచి బయటకు రాలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుక్కల బారినుంచి కాపాడాలని అధికారులను కోరినా పట్టించుకోవడం లేదన్నారు.

పశువులదొడ్డిగా సచివాలయం...!



హెబ్బటం గ్రామంలో పశువులశాలగా మారిన సచివాలయం

హొళగుంద, నవంబరు 22(ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని హెబ్బటం గ్రామ సచివాలయంకు నిర్మాణ పనులు నిధులు మంజూరు కాకపోవడంతో అసంపూర్తిగా మిగిలాయి. గత వైసీపీ ప్రభుత్వంలో రూ. 40 లక్షలతో 2020 అక్టోబరులో సచివాలయం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం కొంతమేర నిధులు మంజూరు కావడంతో సచివాలయం పనులు ప్రారంభించారు. తర్వాత వివిధ కారణాలతో నిధులు విడుదల కాకపోవడంతో పనులు నిలిచిపోయాయి. దీంతో సచివాలయం నిర్మాణం పూర్తికాకపోవడంతో కొందరు స్థానికులు పశువుల శాలగా వినియోగిస్తున్నారు. సచివాలయం నిర్మాణం పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని హెబ్బటం గ్రామస్థులు కోరుతున్నారు. అధికారుల దృష్టికి తీసుకువెళతామని ఎంపీడీవో విజయలలిత తెలిపారు.

పొలం వివాదంలో వ్యక్తిపై దాడి

దేవనకొండ, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పి.కోటకొండలో గత గురువారం పొలం వద్ద జరిగిన ఘర్షణలో గ్రామానికి చెందిన క్రాంతికుమార్ అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. పొలంలో పనులకు వెళ్లిన క్రాంతికుమార్‌పై ,సమీప పొలంలోని వ్యక్తులు దాడి చేయడంతో తలపగిలింది. ఘటనపై ఇరువర్గాలపై కేసు నమోదు చేసిన్నట్లు సీఐ వంశీనాథ్ తెలిపారు.

సమస్యలు పరిష్కరిస్తాం

తుగ్గలి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న అన్నదాత సుఖీభవ పథకంలో ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని ఏవో సురేష్ యాదవ్ తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం అందని రైతులు ఎవరైనా ఉంటే వారి గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో ఉన్న వ్యవసాయాధికారులను సంప్రదిస్తే వారి సమస్యలు పరిష్కరిస్తారని తెలిపారు.

ఎస్టీయూ కమిటీ ఎన్నిక

మద్దికెర, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మండల ఎస్టీయూ కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎస్టీయూ గౌరవాధ్యక్షులుగా ఎస్.నారాయణస్వామి, వెంకటరమణయ్య, అధ్యక్షులుగా గోవిందప్ప, ప్రధాన కార్యదర్శులుగా భీరప్ప, ఆర్థిక కార్యదర్శిగా రామచంద్రయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా చంద్రశేఖర్, ఆంజనేయులు, శీనప్ప, సత్తార్ సాహేబ్, ఉపాధ్యక్షులుగా రహంతుల్లా, సహాయ కార్యదర్శులుగా మనోహర్‌రావు, శ్రీనివాసులు, రాజేష్, ఆర్థిక కమిటి సభ్యులుగా ఎస్.రామన్న, నరేష్, తదితరులు ఎన్నుకున్నారు.

25 నుంచి రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు

మద్దికెర, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మద్దికెర గ్రామంలోని శ్రీసుబ్రహ్మణ్య స్వామి షష్టి ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 25, 26, 27 తేదీల్లో మూడు రోజుల పాటు రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు విజయప్రసాద్ యాదవ్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈనెల 25వ తేదీన రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలు ఉంటాయని అదే రోజు రాష్ట్ర స్థాయి చెస్ పోటీలు జరుగుతాయని 26న రాష్ట్ర స్థాయి డ్రాయింగ్ పోటీలు జరుగుతాయని తెలిపారు. 27న రాష్ట్రస్థాయి పరుగు పందెం పోటీలు నిర్వహిస్తామని ఈ పోటీల్లో పాల్గొనదలచిన వారు ప్రవేశ రుసుం రూ.500లు చెల్లించాలన్నారు. ప్రతి క్రీడాకారుడికి 18 సంవత్సరాలు నిండి ఉండాలన్నారు. ఆధార్‌కార్డు వెంట తీసుకురావాలన్నారు. ఆసక్తిగల వారు 8121141513ను సంప్రదించాలన్నారు.

ఇన్‌చార్జి ఎంపీడీవోగా నాగరాజు

ఆదోని రూరల్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : ఆదోని మండల ఇన్‌చార్జి ఎంపీడీవోగా నాగరాజు నియమితులయ్యారు. ప్రస్తుతం ఆదోని ఇన్‌చార్జి ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ ఎంపీడీవో జనార్ధన్‌కు ప్రమోషన్ రావడంతో పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరుకు బదిలీ అయ్యారు. దీంతో మండల కార్యాలయ ఏవోగా విధులు నిర్వహిస్తున్న నాగరాజును ఇన్‌చార్జి ఎంపీడీవోగా నియమిస్తూ, ఉన్నత స్థాయి అధికారులు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

గడ్డి వాముల దగ్ధం

హొళగుంద, నవంబరు 22(ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని ముగుమానుగుంది గ్రామంలో రైతులు కురువ శేషప్ప, శరణప్ప, గోపాల్‌కు చెందిన మూడు గడ్డి వాములు అగ్నికి దగ్ధం అయినట్లు బాధితులు శనివారం తెలిపారు. సాయంత్రం ఆరు గంటల సమయంలో గడ్డి వాముల నుండి దట్టమైన పొగలు రావడంతో అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. ఆస్తినష్టం సుమారు లక్ష రూపాయలకు పైగా ఉందని బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

ఆదోనిని జిల్లా చేసేదాకా ఉద్యమిస్తాం

● జనసేన దీక్షకు ఆలూరు వైసీపీ ఎమ్మెల్యే మద్దతు

● ఉద్యమంలో కలిసిన టీడీపీ నేతలు



మద్దతు తెలుపుతున్న అలూరు ఎమ్మెల్యే విరూపాక్షి

ఆదోని, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఆదోనిని జిల్లా కేంద్రంగా, పెద్దహరివాణాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేయాలంటూ స్థానిక భీమాస్ సర్కిల్‌లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహార దీక్షకు వైసీపీ మద్దతు లభించింది. శనివారం ఆలూరు వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే విరుపాక్షి ఈ దీక్షా శిబిరాన్ని సందర్శించి ఉద్యమానికి సంఘీభావం తెలిపారు. భీమాస్ సర్కిల్‌లో చేపట్టిన నిరాహార దీక్షలో జనసేన పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, జనసేన మండల అధ్యక్షులు తాహెర్‌వలీ, వీర మహిళ రాజేశ్వరి, శాంత, వీరేష్, ప్రకాష్, తిమ్మ దీక్షలో కూర్చొన్నారు. దీక్షకు మద్దతు తెలిపిన వైసీపీ, టీడీపీ, జనసేన, బీజేపీ, కాంగ్రెస్, ఉభయ కమ్యూనిస్టు పార్టీలు సైతం మద్దతు తెలిపారు. ఆదోనిని జిల్లాగా ప్రకటించేంతవరకు, పెద్దహరివాణాన్ని మండలంగా ఏర్పాటు చేసే వరకు తమ పోరాటం ఆగదని ఈ సందర్భంగా నాయకులు పునరుద్ఘాటించారు. ఈ ఉద్యమంపై ప్రభుత్వం ఏ విధంగా స్పందిస్తుందోనని ఆదోని ప్రజలు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు.

● ఆదోనిని జిల్లా కేంద్రంగా, పెద్దహరివాణం గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని టీడీపీ సీనియర్ నేత ఉమాపతినాయుడు స్పష్టం చేశారు. ఈ డిమాండ్లను నెరవేర్చేంతవరకు తమ ఉద్యమం కొనసాగుతుందని ఆయన ప్రకటించారు. ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా ఆదోనిని జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీడీపీ మండల అధ్యక్షుడు శివప్ప, రంగస్వామినాయుడు, కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ రంగన్న, జనసేన నాయకుడు రేణువర్మ, తాహిర్‌వలి దీక్షలో కూర్చొన్నారు.

జిల్లా సాధనకు రౌండ్ టేబుల్ సమావేశం

● విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో నేతల సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న మీనాక్షినాయుడు

ఆదోని, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఆదోనిని ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలనే డిమాండ్‌ను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు వీహెచ్‌పీ కార్యాలయంలో ఆదివారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఆదోని జిల్లా ఏర్పాటు ఆవశ్యకతపై వివిధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఆదోని జిల్లా సాధన కన్వీనర్ ఆదినారాయణ, లత, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, రఘురామయ్య వేర్వేరుగా మాట్లాడారు. ఆదోనిని జిల్లాగా ఏర్పాటు చేయకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆదోని జిల్లా ఏర్పడే వరకు, అలాగే నాలుగు మండలాలు ప్రకటించే వరకు పోరాటాన్ని ఆపబోమని, ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు.

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి



మాట్లాడుతున్న నాయకులు

ఆదోని రూరల్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని వామపక్ష నాయకులు అజయ్ బాబు, గోపాల్, వెంకప్ప, మల్లికార్జునలు డిమాండ్ చేశారు. శనివారం వామపక్షాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ, పట్టణంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహం వద్ద రాస్తారోకో నిర్వహించారు. తక్షణమే లేబర్‌కోడ్‌లు రద్దుచేయాలని, లేనిపక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

పత్తికొండ టౌన్: ఎన్నో పోరాటాలతో సాధించుకున్న కార్మికుల హక్కులను కాలరాయాలని చూస్తే సహించబోమని, పోరాటాలతో ప్రతిఘటిస్తామని సీఐటీయూ మండల కార్యదర్శి రవిచంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో లేబర్ కోడ్‌ల అమలుకు వ్యతిరేకంగా కార్మికులు నాలుగు స్తంభాల కూడలిలో ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నరసన్న, శిఖామణి, కాశన్న, చిన్నహుసేని తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి

పత్తికొండ టౌన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): పొలం పనుల్లో నిమగ్నమైన సమయంలో పాముకాటుకు గురై మృతిచెందిన రైతు కురాకుల నాగన్న కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రాష్ట్ర రైతు సంఘం గౌరవాధ్యక్షులు రామచంద్రయ్య ప్రభుత్వాన్ని కోరారు. మార్చురీలో ఉన్న రైతు మృతదేహాన్ని శనివారం రామచంద్రయ్య పరిశీలించారు. రాత్రనక పగలనక కష్టపడి పనిచేస్తున్న సందర్భంలో ప్రమాదవశాత్తు పాముకాటుకు గురై రైతులు మృతిచెందడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నహుల్తి గ్రామానికి చెందిన రైతు నాగన్న కుటుంబానికి రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

29న తలనీలాలు, టెంకాయల వేలం

మద్దికెర, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని పెరవలి గ్రామంలో ఎంతో ప్రసిద్ధి చెందిన శ్రీరంగనాథ స్వామి దేవాలయంలో సంవత్సరం పాటు భక్తులు సమర్పించిన తలనీలాలు పోగు చేసుకునేందుకు టెంకాయలు, తమలపాకులు విక్రయించుకునేందుకు ఈ నెల 29న ఉదయం 11 గంటలకు దేవాలయ ఆవరణంలో వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో వీరయ్య తెలిపారు. శనివారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ వేలం పాటలో పాల్గొనేవారు తలనీలాలు పోగు చేసుకునే హక్కుకు రూ.లక్ష దారవత్తు, టెంకాయలు, తమలపాకులు విక్రయించేందుకు రూ.50వేలు దారవత్తు చెల్లించాల్సి ఉంటుందన్నారు. అన్యమతస్థులు వేలం పాటలో పాల్గొనరాదన్నారు. వేలం పాటలో హెచ్చు పాటాదారునికి అవకాశం ఇవ్వడం జరుగుతుందన్నారు.

కనుల పండువగా రథోత్సవం

ఆదోని, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఆదోని మండలం బల్లేకల్లు గ్రామంలో వెలిసిన తిమ్మప్పస్వామి రథోత్సవం శనివారం అంగరంగ వైభవంగా, భక్తజన సందోహం మధ్య కనుల పండువగా జరిగింది. ఈ ఉత్సవానికి గ్రామస్థులు, చుట్టుపక్కల ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, కైంకర్యాలు నిర్వహించారు. అర్చకులు తిమ్మప్పస్వామి మూలవిరాట్‌కు కుంకుమార్చన, బిల్వార్చన, విశేష పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

గుడిసె కృష్ణమ్మ ప్రత్యేక పూజలు

కుప్పగల్ గ్రామంలో స్వయంభుగా వెలిసిన శ్రీతిమ్మప్పస్వామి ఆలయంలో టీడీపీ సీనియర్ నాయకురాలు గుడిసె కృష్ణమ్మ శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకుని, భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలను జరిపించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మురళి, బెస్త ఓంకార్, హనుమంతు, మల్లయ్య, సుంకన్న, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

రమణీయం.. ఆంజనేయ స్వామి రథోత్సవం

ఆదోని అగ్రికల్చర్ , నవంబరు 22(ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని క్రాంతి నగర్‌లో వెలిసిన ఆంజనేయ స్వామి రథోత్సవం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం స్వామి వారికి గణపతి పూజ, హోమం, రుద్రాభిషేకం అలంకరణ వంటి ప్రత్యేక పూజలు జరిగాయి. వేద పండితులు శ్రీధర్ బట్టు, జక్క వీరేష్, వెంకటేశ్వర శెట్టి, లక్ష్మణ, చంద్రశేఖర్, కార్తీక్ పాల్గొన్నారు.

సీఎంను కలిసిన వైకుంఠం జ్యోతి



ముఖ్యమంత్రికి సమస్యలు విన్నవిస్తున్న వైకుంఠం జ్యోతి

ఆలూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): వెనకబడిన ఆలూరు ప్రాంతంలో సాగు, తాగునీటి సమస్య పరిష్కారానికి పెండింగ్‌లో ఉన్న వేదావతి ప్రాజెక్టుకు నిధులు కేటాయించి, అభివృద్ధికి సహకరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి కోరారు. శనివారం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని కలిసి నియోజకవర్గ సమస్యలను వివరించారు. ఆలూరు అభివృద్ధి కోసం సహకారం అందిస్తామని సీఎం హామీ ఇచ్చినట్లు ఆమె తెలిపారు. అనంతరం ఆలూరు నియోజకవర్గంలో త్వరలో చేపట్టనున్న 'ఇంటింటికి మీ వైకుంఠం జ్యోతి' అనే కార్యక్రమం పోస్టర్‌ను చంద్రబాబు విడుదల చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి అభినందించినట్లు వైకుంఠం జ్యోతి తెలిపారు. ఆమె వెంట టీడీపీ యువనేత డా.వైకుంఠం సాయిదినేష్ ఉన్నారు.

సత్యసాయి మార్గంలో నడవాలి



పిల్లలకు మిఠాయిలు పంపిణీ చేస్తున్న పారా విశ్వనాథ్

మద్దికెర, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ దైవ సంభూతుడు పుట్టపర్తి సత్యసాయిబాబా సేవా మార్గంలో నడవాలని పారా రామన్న సేవా సమితి సభ్యులు పారా రామచంద్ర ప్రసాద్, పారా విశ్వనాథ్ (చిట్టెన్న) అన్నారు. శనివారం మండల పరిధిలోని పెరవలి గ్రామంలో పుట్టపర్తి సత్యసాయిబాబా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జయంతి వేడుకల్లో బాగంగా గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు నరేంద్ర, నారాయణ, రామయ్య, పక్కీరప్ప, వలి పాల్గొన్నారు.

విద్యాశాఖ అధికారుల ద్వారానే ఆడిట్ జరగాలి

ఆదోని అగ్రికల్చర్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలలో విద్యాశాఖ అధికారుల ద్వారానే సోషల్ ఆడిట్ జరగాలని ఎస్టీయూ మండల అధ్యక్షుడు లక్ష్మన్న అన్నారు. శనివారం ఎస్టీయూ ప్రాంతీయ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఇటీవల కాలంలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులకు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా సోషల్ ఆడిట్ పేరుతో విద్యాశాఖకు సంబంధంలేని ప్రేవేటు ఏజెన్సీల ద్వారా ఆడిట్ చేస్తున్నారన్నారు. ఆడిట్ పేరుతో 700 ప్రశ్నలతో ప్రశ్నావళి రూపొందించి ప్రధానోపాధ్యాయులను ప్రశ్నించి మానసిక కుంగుబాటుకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఎస్టీయూ నాయకులు సంకన్న, రామాంజినేయులు, రామకృష్ణ, ఆంజనేయ శేక్షావలి పాల్గొన్నారు.

నీటి ఎద్దడి తీర్చాలి

మద్దికెర, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కురువ వీధి, బెస్త వీధి, పందుల కుంట, చాకలి వీధి, నేషే వీధి, గిడ్డయ్య వీధి ప్రాంతాల్లో నీటి సమస్య అధికంగా ఉందని, నీటి సమస్యను పరిష్కరించాలని పట్టణ టీడీపీ అధ్యక్షుడు గడ్డం రామాంజులు, పంచాయతీ సభ్యులు జమేదార్ జంబునాథ్ రాయుడు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పారా విరోబ అన్నారు. శనివారం స్థానిక పంచాయతీ కార్యదర్శి శివకుమార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యదర్శి శివకుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బుల్లాపురం చంద్ర, గిడ్డయ్య, నాగరాజు, క్రిష్ణ, శర్మాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాలు మెరుగుపడాలి



మాట్లాడుతున్న ఎంఈవో ఇందిర

వెల్దుర్తి, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): విద్యా ప్రమాణాలు మెరుగుపడాలని మండల విద్యాధికారి ఇందిర అన్నారు. ఆదివారం వెల్దుర్తి జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. విద్యార్థుల హాజరు, బోధన విధానాలపై ఉపాధ్యాయులకు మార్గదర్శకాలు తెలియజేశారు. వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా కృషిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే

ఆదోని టౌన్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి) : వివిధ అనారోగ్య సమస్యలతో కార్పొరేట్ ఆసుపత్రులలో చికిత్స చేయించుకున్న వారు ఎంతమంది ఉన్నా అందరికీ సీఎం రిలీఫ్ ఫండ్ నుండి ఆర్థిక సహాయం అందజేస్తానని ఎమ్మెల్యే డా. పార్థసారథి అన్నారు. శనివారం ఎమ్మెల్యే తన క్యాంప్ కార్యాలయంలో వివిధ రకాల వ్యాధులకు చికిత్స చేయించుకున్న 32 మంది అర్హులకు రూ. 13.5 లక్షల రూపాయల చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద, సామాన్య ప్రజలకు వైద్య సహాయం అందజేయడంలో కూటమి ప్రభుత్వం ముందుంటుందని అన్నారు. విద్యా, వైద్యం అందించడంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు. బీజేపీ పార్టీ కో కన్వీనర్ నాగరాజు గౌడ్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే సచివాలయాలు



సచివాలయాన్ని ప్రారంభిస్తున్న తుగ్గలి నాగేంద్ర

తుగ్గలి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించేందుకే సచివాలయాలు అని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి, పంచాయతీ సలహాదారుడు తుగ్గలి నాగేంద్ర అన్నారు. శనివారం మండల కేంద్రమైన తుగ్గలిలోని సచివాలయాన్ని ఆయన ప్రారంభించారు. నేటి నుంచి సచివాలయం నుంచే ప్రజా సేవలు అందుతాయనీ, ప్రజలంతా సచివాలయంలోకి వచ్చి వారి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. మాజీ జడ్పీటీసీ సభ్యులు వరలక్ష్మి, సర్పంచ్ రవి, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ విజయభాస్కర్, డీలర్ తిమ్మప్ప, ఎడవలి తిమ్మప్ప పాల్గొన్నారు.

ఎన్‌సీసీ విద్యార్థుల రక్తదానం



రక్తదానం చేస్తున్న ఎన్‌సీసీ క్యాడెట్స్

ఆదోని అగ్రికల్చర్ , నవంబరు 22(ఆంధ్రజ్యోతి) : 78వ ఎన్‌సీసీ ఆవిర్భావ ఉత్సవాన్ని పురస్కరించుకొని ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్‌సీసీ విద్యార్థులు స్థానిక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో శనివారం రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల పూర్వ ఎన్‌సీసీ ఆఫీసర్ డాక్టర్ అయ్యప్ప, ప్రస్తుతం ఎన్‌సీసీ ఆఫీసర్ గోవిందు మాట్లాడుతూ ఎన్‌సీసీ విద్యార్థులు సామాజిక సేవా కార్యక్రమాలలోనూ ముందుంటారన్నారు. పదిమంది రక్తదానం చేసి అపదలో ఉన్న వారికి అండగా నిలిచారన్నారు.

28న వాహనాల వేలం

ఆదోని రూరల్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : వివిధ ఎక్సైజ్ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలకు ఈనెల 28న వేలం వేస్తున్నట్లు రూరల్ సీఐ నల్లప్ప తెలిపారు. మండలంలోని ఇస్వీ స్టేషన్ పరిధిలో 2021నుండి నేటి వరకు దాదాపు అక్రమంగా కర్ణాటక మద్యం తరలిస్తున్న 25 ద్విచక్ర వాహనాలు, రెండు ఆటోలను సీజ్ చేయడం జరిగిందని, వాటిని వేలం వేయడానికి ఉన్నత స్థాయి అధికారులు ఆదేశాలు జారీ చేశారని శనివారం సిఐ తెలిపారు. ఈ వేలం పాటలు ఇస్వీ పోలీస్‌స్టేషన్‌లో ఉదయం 10గంటలకు వేలం నిర్వహిస్తున్నామని, వేలంలో పాల్గొనే వారు రూ.3వేలు ఎంట్రీ ఫీజు చెల్లించి గుర్తింపు కార్డుతో రావాలన్నారు.

ఉపాధ్యాయ సమస్యలపై పోరాటం



సభ్యత్వం నమోదు చేయిస్తున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు

దేవనకొండ, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల సమస్యలపై ఏపీ ప్రైమరి టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) పోరాటం చేస్తుందని రాష్ట్ర కార్యదర్శి కాకి ప్రకాష్‌రావు అన్నారు. మండలంలోని పలు గ్రామాలలో ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. 1969 నుండి ఉపాధ్యాయ సమస్యలపై ఆప్టా అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. కోటకొండ, మాచాపురం, చెల్లెలచెలిమల తదితర గ్రామాలలో ఉపాధ్యాయులతో ఆప్టా సభ్యత్వం నమోదు చేశారు. చంద్రకళ, చెన్నకేశవులు, మధుసుదన్,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

'సక్రమంగా పనులను తనిఖీ చేయండి'

దేవనకొండ, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఉపాధిహామీ పథకంలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో జరిగిన పనులను సక్రమంగా తనిఖీ చేయాలని ఏపీడీ లక్ష్మన్న, ఎంపీడీవో జ్యోతి సిబ్బందికి తెలిపారు. స్థానిక ఉపాధి కార్యాలయంలో 19వ సామాజిక తనిఖీపై సిబ్బందితో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. 3509 పనులకు గాను రూ.11,14,45,010 ఖర్చు చేశారు. సోమవారం నుండి పనులను గ్రామాలకు వెళ్లి పరిశీలన చేయాలన్నారు. ఎస్ఆర్‌పి రాజు, పీఆర్ ఏఈ ఉదయ్, ఫారెస్టుఆఫీసర్ రతిదేవి, ఏపీవో రాజునాయక్ పాల్గొన్నారు.

అర్హులందరికీ పక్కా గృహాలు



సిబ్బందితో మాట్లాడుతున్న హౌసింగ్ పీడీ

చిప్పగిరి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): అర్హులందరికీ పక్కా గృహాలు మంజూరు చేస్తామని హౌసింగ్ పీడీ చిరంజీవి తెలిపారు. చిప్పగిరిలో శనివారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.కొత్త ఇల్లు నిర్మాణానికి వేలాది దరఖాస్తులు వస్తున్నాయన్నారు. ఇళ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం పట్టణాల్లో రూ.2.50 లక్షలు, గ్రామీణ ప్రాంతాల్లో ఊ.1.59 లక్షలు మంజూరు చేస్తుందన్నారు. గత ప్రభుత్వం నిర్మించిన ఇళ్ల నిర్మాణాన్ని 2026 మార్చి 31వ తేదీలోగా పూర్తి చేయాలని కోరారు. చేశారు., ఎంపీడీఓ అల్లాబకాష్, హౌసింగ్ ఏఈ విజయకుమార్, వర్క్ఇన్‌స్పెక్టర్ కుమార్ పాల్గొన్నారు.

తాగునీటి పైపులైన్‌కు మరమ్మతులు


లీకేజీ అయిన పైపులైన్‌కు మరమ్మతులు చేయిస్తున్న పంచాయతీ కార్యదర్శి

గోనెగండ్ల, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): పెద్దనేలటూరు గ్రామంలో ప్రధాన రహదారిలో పైపులైన్ లీకేజీలకు శనివారం గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉసేని మరమ్మతులు చేయించారు. 'తాగునీటి పైపులైన్ లీకేజీ' అన్న శీర్షికతో శనివారం ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైంది. డిప్యూటీ ఎంపీడీవో అనంతశయన, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉసేని స్పందించారు. గ్రామంలోని లీకేజీ అయిన పైపులైన్‌కు శనివారం మరమ్మతులు చేయించారు. అధికారులు మాట్లాడుతూ గ్రామంలో భారీ వాహనం వెళ్లడంతో పైపు పగిలిపోవడంతో నీరు లీకేజీ అయిందని, సమస్యను పరిష్కరించామని చెప్పారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

5లక్షల ఇళ్ల మంజూరుకు ఆమోదం అభినందనీయం

● టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దేశాయి మాధవరావు



నందవరం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు ఉగాది నాటికి రాష్ట్రంలో 5లక్షల ఇళ్ల మంజూరుకు ఆమోదం తెలపడం శుభసూచికమని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దేశాయి మాధవరావు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఉగాది నాటికి రాష్ట్రంలో ప్రతి పేదవాడికి ఇంటి స్థలంతో పాటు ఇళ్ల నిర్మాణానికి అలాగే టిడ్కో ఇళ్ల మంజూరు కూడా ఆమోదం తెలపడంతో సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. గత టీడీపీ హయాంలో నందవరంలో ఇచ్చిన పట్టాలు కాకుండా అదనంగా మరో 500 పట్టాలు అనువైన ప్రదేశమైన చిలకలడోణ రోడ్డు వైపు ఇవ్వాలని, అలాగే ఇంటి నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలని సీఎంకు లేఖ రాసినట్లు తెలిపారు. అన్నదాత సుఖీభవలో భాగంగా డబ్బులు జమ చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో బెస్త ఈరన్న, శ్రీనివాసులు, మల్లి, వెంకటేశ్వర్లు, పంపయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

● మంత్రి నారా లోకేశ్ పోస్టు కార్డులు పంపిన కార్మికులు


మంత్రి నారా లోకేశ్‌కు పోస్టు కార్డులు పంపుతున్న బాధిత కుటుంబాలు, కార్మికులు

ఎమ్మిగనూరు, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరు పురపాలక సంఘంలో పనిచేస్తూ అనారోగ్య కారణాలతో మృతి చెందిన కుటుంబాలను ఆదుకోవాలని సీపీఐ పట్టణ కార్యాదర్శి రంగన్న, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకుడు రాజు కోరారు. ఎమ్మిగనూరు మున్సిపాలిటీలో పనిచేస్తూ మృతిచెందిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతూ ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో కార్మిక కుటుంబాల సభ్యులు, కార్మికులు మున్సిపల్ కార్యాలయం ముందు చేపట్టిన నిరాహార దీక్ష శనివారం ఆరో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కార్మికులు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు పోస్టుకార్డులు పంపించారు. నాయకులు తిమ్మగురుడు, ప్రసాద్ మాట్లాడుతూ ఎమ్మిగనూరు మున్సిపాలిటీలో ఏళ్ల తరబడి పారిశుధ్యకార్మికులుగా పని చేస్తూ 13మంది మృతి చెందారని తెలిపారు. వారి కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం ఇచ్చే అధికారం కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌కు ఉన్నప్పటికీ ఐదేళ్లగా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే మృతి చెందిన కార్మికుల కుటుంబ సభ్యులకు అవుట్ సోర్సింగ్ కింద ఉద్యోగాలు ఇవ్వాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. నాయకులు విజేంద్ర, ఎల్లప్ప, శివ, భీమన్న గౌడ్, రాజు, విక్రం, కిరణ్, ప్రతాప్ పాల్గొన్నారు.

విజయోత్సవ సభను జయప్రదం చేయండి

ఎమ్మిగనూరు, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): మూడు దశాబ్దాల మహోద్యమ విజయోత్సవ సభను జయప్రదం చేయాలని ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాష్ రాజ్ పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని పాత తహసీల్దార్ కార్యాలయం దగ్గర విజయోత్సవ సభ పోస్టర్లను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు నాయుడు శాశ్వత ఎస్సీ వర్గీకరణ చేసి ఉపకులాలకు సామాజిక న్యాయం చేశారన్నారు. మూడు దశాబ్దాల మాదిగల మహోద్యమ విజయోత్సవ సభ డిసెంబరు 4న విజయవాడలోని జింఖాన గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు మాదిగలు భారీ ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు జయన్న, నాగేష్, విజయ్, సురేష్, రంగన్న, మునెప్ప, మధులు పాల్గొన్నారు.

ముంచుతున్న ముసురు

● మిరపకు బూడిద తెగులు ● రాలిపోతున్న కంది పూత
● ఆందోళనలో అన్నదాతలు


పూత రాలిపోయిన కంది పంట


బూడిద తెగులు సోకిన మిరప

గోనెగండ్ల, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): నాలుగైదు రోజులుగా ఆకాశం మేఘావృతమే కారుమబ్బులు కమ్ముకోవడంతో చేతికి అందే పంటలు దెబ్బతింటున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. రెండు రోజులుగా ముసురు కమ్ముకోవడంతో మిరపపంటకు బూడిద తెగులు సోకింది. దీంతో పూత రాలిపోవడం, కాయ రాలిపోవడంతో పాటు కాయ రంగు మారిపోతోంది. దీంతో ఉన్నకాయలకు కూడా ధర పలకదని రైతులు వాపోతున్నారు. మండలంలో దాదాపు రెండువేల ఎకరాల మేర మిరప పంట సాగు చేశారు. మిరపకు గిట్టుబాటు ధర ఉందన్న సమయంలో ఈ ముసురు ముంచుతోందని వారు ఆవేదన చెందుతున్నారు. అలాగే కంది పంట ను మండలంలో 2000 ఎకరాలలో సాగు చేశారు. ముసురు కారణంగా కంది పంట పూత కూడా రాలిపోతోందని కందిపంట రైతులు చెబుతున్నారు. ఈ ముసురు మిరప, కంది, వేరుశనగ పంటలకు ఇబ్బందిగా మారిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కేజీబీవీ ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి


మాట్లాడుతున్న టీఎన్‌ఎస్ఎఫ్ నాయకులు

పెద్దకడబూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న కేజీబీవీ ప్రిన్సిపాల్ రుక్సానా పర్వీనాను సస్పెండ్ చేయాలని టీఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు బొగ్గుల సుధాకర్, సందీప్ డిమాండ్ చేశారు. పెద్దకడబూరులోని కేజీబీవీ వద్ద శనివారం టీఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ మద్దికెర కేజీబీవీ నుంచి వచ్చిన జ్యోతికి బాధ్యతలు అప్పగించాలన్నారు. రెండు సార్లు సస్పెండ్ అయిన ప్రిన్సిపాల్ రుక్సానా పర్వీనా సకాలంలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అవినీతి ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయకుండా జిల్లా విద్యాశాఖ అధికారుల కాలయాపన చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు నరసప్ప, రాజు పాల్గొన్నారు.

చైర్మన్‌కు టీడీపీ నాయకుల సన్మానం


మిన్నప్పను సన్మానిస్తున్న టీడీపీ నాయకులు

ఎమ్మిగనూరు, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): ఏపీ కుర్ని, కరికాల భక్తుల వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ చైర్మన్‌గా ఎన్నికైన కామార్తి మిన్నప్పను స్థానిక కుర్ని కమ్యునిటీ హాల్‌లో టిడిపి నాయకులు ఘనంగా సన్మానించారు. చేనేత కార్మికుడైన మిన్నప్పకు చైర్మన్ పదవి రావటంతో పట్టణ టీడీపీ కమిటీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. పట్టణ కమిటీ అధ్యక్షులు మాచాని మహేశ్, బుగిడే నాగరాజు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రామదాసు గౌడ్, కటారి రాజేంద్ర, కామార్తి మహేష్, దామా నరసింహులు, దేవేంద్ర, అబ్దుల్, లక్ష్మన్న, వాల్మీకి రాజుతో పాటు పలువురు చేనేత నాయకులు, కుర్ని కులవర్గీయులు కామర్తి మిన్నప్పను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపిక చేసేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా జాతీయ ఫార్మసీ దినోత్సవం

ఎమ్మిగనూరు, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎర్రకోట గ్రామ సమీపంలోని సెయింట్ జాన్స్ ఫార్మసీ కళాశాలలో శనివారం జాతీయ ఫార్మసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల వైస్‌ప్రిన్సిపల్ డా.వాగేష్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో విద్యార్థులు నైపుణ్యాలను ఫార్మసీ రంగంలో పెంపొందించుకోవటం అత్యవసరమన్నారు. పరిశోధన, ఆవిష్కరణ, నైతికవిలువలతో ఫార్మాసిస్టులు బాధ్యతగా పనిచేయాలని సూచించారు. కళాశాలలో ఆరోగ్య అవగాహన సదస్సు, పోస్టర్ ప్రజెంటేషన్లు, సెమినార్లు, శాస్త్రీయ ప్రదర్శనలతో పాటు విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, రాధ, రాజశేఖర్, సౌజన్య, కళాశాల అధ్యపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో జైలు

ఎమ్మిగనూరు, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన ఉరుకుందు అనే యువకుడికి కోర్టు 15 రోజులు జైలు శిక్ష విధించింది. పట్టణ సీఐ శ్రీనివాసులు తెలిపిన వివరాలివీ.. పార్లపల్లికి చెందిన యువకుడు ఉరుకుందు పదిరోజుల క్రితం మద్యం తాగి వాహనాన్ని నడపటంతో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుడిని శనివారం ఎమ్మిగనూరు జెఎఫ్‌సీఎం కోర్టులో హాజరు పరచగా న్యాయాధికారి హేమ ఉరుకుందుకు 15రోజులు జైలు శిక్ష విధించారు.

నేడు ఎస్టీయూ జిల్లా కౌన్సిల్ సమావేశం

ఎమ్మిగనూరు, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): కర్నూలు నగరంలో ఆదివారం ఎస్టీయూ 79వ జిల్లా కౌన్సిల్ సమావేశం జరుగుతందని, జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని ఎస్టీయూ కార్యాయలంలో సంఘం ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నగరంలోని ఎస్టీయూ సలాం ఖాన్ భవన్‌లో సమావేశం ఉంటుందని, ఈ సమావేశానికి ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి, ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు సాయి శ్రీనివాస్, రఘునాథరెడ్డి హాజరవుతారని తెలిపారు. నాయకులు నాగరాజు, బసవరాజు, బాబయ్య, ప్రసన్నరాజు, ఎల్లప్ప, వెంకటరాముడు, చంద్రశేఖర్, ఎర్రిస్వామి పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి


అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇస్తున్న నాయకులు

ఎమ్మిగనూరు, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ దోరణిలో 29కార్మిక చట్టాలను కాలరాస్తు తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూ నాయకులు రాముడు, తిమ్మగురుడు, ప్రసాద్ డిమాండ్ చేశారు. లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా శనివారం ఎమ్మిగనూరు పట్టణంలో కార్మికసంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేసేందుకు నిర్ణయం తీసుకున్న లేబర్ కోడ్‌ల వల్ల దేశంలో దాదాపు 25కోట్ల మంది కార్మికులు తమ హక్కులను కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం ఇచ్చిన ప్రకారం కనీస వేతనం, సమ్మె, సామాజిక భద్రత, ఉద్యోగభద్రత తదితర హక్కులను పొందుతున్నారని, లేబర్ కోడ్‌ల వల్ల ఇవన్నీ కోల్పోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం కార్మికుల పట్ల వ్యవహరిస్తున్న నియంతృత్వ ధోరణిని నిరసిస్తూ కార్మికులు మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు సురేష్, ఇస్మాయిల్, నాగరాజు, బాషా, ప్రతాప్, ఫకీర్‌బాషా పాల్గొన్నారు.

పత్తి క్వింటా రూ.12 వేలకు కొనాలి



మాట్లాడుతున్న ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన్న గౌడ్

నందవరం, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): పత్తి క్వింటా రూ. 12వేలకు కొనుగోలు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన్న గౌడ్ డిమాండ్ చేశారు. ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం నందవరంలో సంతకాల సేకరణ చేపట్టారు. పంపన్న గౌడ్ మాట్లాడుతూ ఈ ఏడాది పత్తి, ఉల్లి పంటలను రైతులు అధికంగా సాగు చేశారని, అయితే అధిక వర్షాల కారణంగా ఉల్లి, పత్తి దెబ్బతిన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సీసీఐ ద్వారా ప్రభుత్వం క్వింటం పత్తిని రూ. 12వేల ప్రకారం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వం పంటనష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ. 50వేల ప్రకారం పరిహారం ఇవ్వలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ కార్యదర్శి గిడ్డయ్య, రైతుసంఘం కార్యదర్శి శాంతప్ప, ముని, రాజోలి రామాంజినేయలు, వెంకటేష్, ఈరన్న, మల్లయ్య, భీమన్న, ఓంకార్, పాండు పాల్గొన్నారు.

వంద శాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో రాగన్న

మంత్రాలయం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించడానికి కృషి చేయాలని ఎంఈవో రాగన్న సూచించారు. మంత్రాలయం జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం హెచ్ఎం విఠోభరావు అధ్యక్షతన మండలంలోని 13 పాఠశాలల క్లస్టర్ సమావేశం నిర్వహించారు. ఎంఈవో మాట్లాడుతూ పదో తరగతిలో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణ సాధించేందుకు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. వెనకబడిన విద్యార్థులరు గుర్తించి వంద రోజులు యాక్షన్‌ప్లాన్ నిర్వహిచి అందరూ ఉత్తీర్ణత కావాలనన్న లక్ష్యంతో హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలన్నారు. సమావేశంలో రాజశేఖర్, సుజాత, ప్రసాద్, శాంతి, పరిమళ జ్యోతి పాల్గొన్నారు.

కోసిగయ్య స్వామికి ప్రత్యేక పూజలు

● దీపాలు వెలిగించిన భక్తులు


పూజలందుకున్న కోసిగయ్య స్వామి

కోసిగి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): కార్తీకమాసంలో ఆలయంలో మార్గశిర శుద్ధ పాడ్యమి రోజు శనివారం కార్తీకమాస పూజలు కట్టి స్వామివారికి పుష్పాలంకరణలో ఆలయ అర్చకులతో పాటు దేవదాయ శాఖ అధికారులు, గ్రామ ప్రజలు, మేటీ గౌళ్ల, పాలేగార్ దొరల వంశస్థులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని పూజలు చేశారు. తెల్లవారుజాము నుంచే వేల సంఖ్యలో భక్తులు ఆలయం మొత్తం కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. కోసిగి చెందిన అయ్యప్ప స్వామి భక్తులు స్వామికి భారీ గజమాలను వేసి పూజలు చేశారు. ఈ ఏడాది ఆలయాన్ని విద్యుద్దీపాలు, పుష్పాలంకరణతో ముస్తాబు చేశారు. సాయంత్రం వేళ ఆలయం ముందు యువతీ యువకుల కోలాటాలు అలరించాయి. కార్యక్రమాల్లో ఈవో సాయికుమార్, ఆలయ అర్చకులు విష్ణుచిత్, ప్రసాద్ పాల్గొన్నారు.


దీపాలు వెలిగిస్తున్న భక్తులు

రాఘవరాయలకు స్వర్ణ కవచ సమర్పణ సేవ

మంత్రాలయం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): వేద పండితుల మంత్రోచ్ఛరణాలు, మంగళవాయిద్యాల మధ్య రాఘవ్రేంద్రస్వామి మూల బృందావనానికి బంగారు కవచ సమర్పణ సేవ చేశారు. శనివారం విదియ శుభదినాన్ని పురస్కరించుకొని మఠం పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు ఆధ్వర్యంలో మఠం పండితులు, అర్చకులు బృందావనానికి సుప్రభాతం, నిర్మల విసర్జనం, క్షీరాభిషేకం, తులసి అర్చన, విశేష పంచామృతాభిషేకం నిర్వహించారు. బంగారు, వెండి, పట్టు వస్త్రాలు, బెంగళూరు నుంచి తెచ్చిన ప్రత్యేక పుష్పాలు, బంగారు కవచంతో చూడ ముచ్చటగా అలంకరించారు. పీఠాధిపతి హస్తోదకం చేసి మహా మంగళ హారతులు ఇచ్చారు.

ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

కౌతాళం, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆంజనేయ స్వామి దేవాలయాల్లో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుడుములదొడ్డి, ఎరిగేరి పులిగట్టు, అగసలదిన్నె ఆంజనేయప్వామి దేవాలయాల్లో అర్చకులు తెల్లవారుజామునే మూలవిరాట్‌ను ఫలపుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. స్వామి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. బుడుములదొడ్డి ఆంజనేయస్వామి ఆలయంలో సీతారాములను ప్రత్యేక రథంపై దేవాలయం చుట్టూ ప్రదక్షణలు చేయించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

వెండి పాదుకలు బహూకరణ


ఈవో సాయికుమార్ వెండి పాదుకలను అందజేస్తున్న భక్తుడు

కోసిగి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): కోసిగిలో వెలిసిన కోసిగయ్యస్వామి (ఆంజనేయస్వామి)కి కోసిగికి చెందిన భక్తులు శనివారం దేవదాయ శాఖ ఈవో సాయి కుమార్, ఆలయ అర్చకుడు విష్ణుచిత్‌కు వెండి పాదుకలను అందజేశారు. గడ్డం నవీన్ కుమార్, గడ్డం నేలకల్లు వీరన్న రూ.95వేలు విలువ చేసే 594.800 గ్రాముల వెండి పాదుకలను అందించారని తెలిపారు. భక్తులకు మంత్రోచ్చరణాల మధ్య ఫలపుష్ప మంత్రాక్షితలు అందజేశారు. స్వామికి భక్తులు విరివిగా విరాళాలు అందజేసి రసీదు పొందాలని ఈవో సూచించారు.

వైభవంగా నరసింహస్వామి రథోత్సవం

● దర్శించుకున్న టీడీపీ నాయకులు


పూజలు చేస్తున్న టీడీపీ నాయకులు

కోసిగి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): కార్తీక పూజలు పురస్కరించుకుని మండలంలోని చిన్నభోంపల్లిలో లక్ష్మీనరసింహ స్వామి రథోత్సవం అశేష జనవాహిని మధ్య కనుల పండువగా సాగింది. అలాగే పెద్ద భోంపల్లిలో ఆంజనేయస్వామి ఆలయంలో కార్తీక పూజల సందర్భంగా పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. మంత్రాలయం వైసీపీ ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, టీడీపీ నాయకులు మంచాల సొసైటీ చైర్మన్ రామకృష్ణారెడ్డి, పాలకుర్తి దివాకర్ రెడ్డి, వేర్వేరు సమయాల్లో తమ అనుచరులతో కలిసి దేవాలయాల్లో స్వామివారిని దర్శించుకున్నారు. చిన్నభోంపల్లి గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సీఐ మంజునాథ్, ఎస్ఐ రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు చేపట్టారు. టీడీపీ, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

ముళ్లపొదలతో నిండిన హంద్రీ నది


వేముగోడు, తిప్పనూరు గ్రామాల సమీపంలోని హంద్రీలో పెరిగిన ముళ్ల కంప

గోనెగండ్ల, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): మండలంలోని వేముగోడు, తిప్పనూరు, లింగందిన్నె, హెచ్‌కైరవాడి పుట్టపాశం గ్రామాల దగ్గర ఉన్న హంద్రీనదిని ముళ్ల పొదలు కమ్మేశాయి. హంద్రీనదిలోకి అడుగుపెట్టాలంటే ఇబ్బందిగా మారిందని ఆయా గ్రామాల రైతులు, ప్రజలు చెబుతున్నారు. ఈ పెరిగిన ముళ్ల పొదల కారణంగా హంద్రీలోని భూగర్భజలాలను సైతం అడుగంటే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హంద్రీలోని నీటి పథకాల కోసం ఏర్పాటు చేసిన బోర్ల దగ్గరకు వెళ్లేందుకు వీలు లేకుండా పొదలు పెరిగిపోయాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో వర్షాలు కురిసినా హంద్రీ నదికి నీరు విడుదల అయినా ముళ్ల కంపల కారణంగా విడుదల అయిన నీరు సమీపంలో ఉన్న పంట పొలాలలోకి వచ్చి పంటలను నాశనం చేస్తున్నాయని వారు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ముళ్ల పొదలను తొలగించాలని కోరారు.

ఆహారాన్వేషణలో పక్షులు



మంత్రాలయం మండలంలోని చెట్నహళ్లిలో పత్తిపంటను తొలగించి రెండో పంటకు సిద్ధం చేసేందుకు దుక్కి దున్నుతున్నారు. శనివారం ఆహారాన్వేషణ కోసం కొంగలు గుంపులుగా వాలి సందడి చేశాయి. వాహనదారులు తమ వాహనాలను ఆపుకొని సెల్‌ఫోన్లలో ఫొటోలు తీసుకున్నారు.
- మంత్రాలయం